



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 92 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 25 డిసెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## పాస్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ కానుక

### 8,418 మంది పాస్టర్లకు రూ.50.50కోట్లు విడుదల



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** పాస్టర్లకు కూటమి ప్రభుత్వం క్రిస్మస్ కానుకను అందించింది. పాస్టర్లకు నెలవారీ అందించే గౌరవ వేతనాలను జమ చేసింది. 24వ తేదీ సాయంత్రంలోపు గౌరవ వేతనాలు చెల్లిస్తామని సెమీ క్రిస్మస్ రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని

మిగతా .. 2లో..

## మూడు రోజుల్లోనే అలర్జీ వచ్చింది

### నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఢిల్లీ కాలుష్యంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ఇక్కడ ఉన్న మూడు రోజుల్లోనే తనకు అలర్జీ వచ్చిందని వెల్లడించారు. దేశ రాజధానిలో జరిగిన ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు . "నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు

మిగతా .. 2లో..

### తప్ప తాగి రైలు పట్టాలపై ఆటో నడిపి..

## వందేభారత్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం



**విశ్వం వాయిస్ న్యూస్ :** కేరళలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. ట్రాక్‌పై ఓ ఆటో ఆగి ఉండడాన్ని గమనించిన లోకోపైలట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రయాణికులకు ప్రాణాపాయం తప్పింది. తిరువనంతపురంలోని అకతుమురి హాల్ట్ స్టేషన్ సమీపంలో ఈ ఘటన

మిగతా .. 2లో..

## పేదలకు నాణ్యమైన

# వైద్యంలో రాజీలేదు

- పీపీపీ విధానంపై ముందుకే... తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి
- కేంద్ర మార్గదర్శకాల మేరకు విజీఎఫ్‌కు నిర్ణయం
- వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 30 శాతం చొప్పున ఆర్థిక మద్దతు
- టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయండి
- ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం
- వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** పేదలకు నాణ్యమైన మెడికల్ విద్యను, వైద్యాన్ని అందించే విషయంలో ఎక్కడా రాజీ పడేది, వెనక్కి తగ్గేది ఉండదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో బుధవారం సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రస్తావనకు వచ్చింది. దేశ వ్యాప్తంగా పీపీపీ విధానం అమల్లో ఉందని.. పేద వర్గాలకు నాణ్యమైన, కార్పొరేట్ వైద్యం అందించే విషయంలో పీపీపీ విధానంలో ముందుకువెళ్లాలని సీఎం అధికారులకు సూచించారు.

**పీపీపీలకు వయబులిటీ గ్యాప్ ఫండింగ్**

సమీక్ష సందర్భంగా పీపీపీ విధానంలో ఆసుపత్రులు, మెడికల్ కాలేజీల నిర్మాణం, మౌలిక వసతులపై కేంద్ర ప్రభుత్వ సూచనలను, మార్గదర్శకాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పీపీపీ ప్రాజెక్టుల అమలును ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం, ఆర్థిక వ్యవహారాల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ ద్వారా పలు విధానపరమైన ఆర్థిక సహాయ పథకాలను ప్రవేశపెట్టిందని అధికారులు చెప్పారు. ఈ క్రమంలో అమలులో ఉన్న వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద... సామాజిక-ఆరోగ్య

మిగతా .. 2లో..

### రుషికొండ ప్యాలెస్ వినియోగంపై

## త్వరలోనే తుది నిర్ణయం

- హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇస్తే బాగుంటుందని చర్చించామని వెల్లడి
- డిసెంబర్ 28న మరోసారి భేటీ.. కేబినెట్ దృష్టికి ప్రతిపాదనలు
- మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా, ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా విశాఖలోని రుషికొండ ప్యాలెస్‌ను వినియోగించాలని భావిస్తున్నట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ తెలిపారు. రుషికొండ ప్యాలెస్‌ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ 3 భేటీ బుధవారం సచివాలయం రెండో బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు శ్రీనివాస్, ఈశ్వరయ్యలు రుషికొండ ప్యాలెస్‌కు సంబంధించిన వివరాలు కమిటీకి వివరించారు. సుదీర్ఘ చర్చల

మిగతా .. 2లో..

### విద్యా ప్రమాణాలు మెరుగుకు

## "మన బడి - మన బాధ్యత"



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** పాఠశాల విద్యా ప్రమాణాలు మెరుగుకు గుంటూరు జిల్లా యంత్రాంగం వినూత్న కార్యక్రమం ప్రారంభించింది. ముఖ్యంగా తొమ్మిది, పదవ తరగతి విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలు పట్ల అవగాహన కల్పించడం తద్వారా పది పరీక్షలలో శత శాతం ఫలితాలు సాధించడం లక్ష్యంగా "మన బడి – మన బాధ్యత" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లాలో గల 185 ఉన్నత పాఠశాలలకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి ఆయా పాఠశాలల పర్యవేక్షణ చేయుటకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు. తొమ్మిది, పది విద్యార్థుల్లో మానసిక ఆందోళన తగ్గించడం, చదువు పట్ల ఏకాగ్రత కలిగించడం, విద్యార్థులు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గుర్తించి వాటిలో మంచి తర్ఫీదు ఇవ్వడం, అందులో ఉన్న భయం పోగొట్టడం, అదే సబ్జెక్టులో ఉన్నత విద్య అభ్యసించి అందులో నిపుణులుగా తయారు అయ్యే విధంగా మలచడం వంటి అంశాలు పట్ల దృష్టి సారించారు. విద్యార్థులకు ప్రత్యేక అధికారులు మార్గదర్శిగా, కౌన్సిలింగ్ అందించడం చేస్తారు. వివిధ రంగాల్లో

మిగతా .. 2లో..



### వృద్ధురాలికి ఇచ్చిన మాట కోసం

## ఇప్పటంలో పవన్ పర్యటన

**తాడేపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం చేరుకు న్నారు. వైకాపా హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లు కూల్చివేశారు. జన సేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చా రనే కక్షతో ఇలా చేశారనే ఆరోపణలు న్నాయి. అప్పట్లో పవన్ కల్యాణ్ ఈ గ్రామంలో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో గెలిచాక మళ్లీ రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మ అనే వృద్ధు రాలు ఆయన్ను కోరింది. ఈ నేపథ్యంలో ఆమెకు ఇచ్చిన మాట మేరకు ఇప్పటం చేరుకున్న పవన్.. నాగేశ్వ రమ్మ ఇంటికి వెళ్లారు. ఆయనకు వృద్ధురాలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఆమెను పవన్ ఆత్మీయ ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. వృద్ధురాలికి రూ.50వేలు, ఆమె మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. నాగేశ్వరమ్మ కుటుంబసభ్యులతో

మిగతా .. 2లో..



## గాలి స్వచ్ఛంగా లేదు..

### కనీసం ప్యూరిఫైయర్లపై జీఎస్టీని తగ్గించలేరా? కేంద్రంపై కోర్టు ఆగ్రహం



**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీ సహా దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రంగా ఉన్న వేళ.. ఎయిర్ ప్యూరిఫైయర్లపై 18శాతం జీఎస్టీ కొనసాగిస్తుం డటంపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ వీటిపై జీఎస్టీ తగ్గించే అంశాన్ని ఎందుకు పరిశీలించడం లేదని కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని

మిగతా .. 2లో..

## రౌడీషీటర్లకు, పాత నేరస్తులకు ప్రత్యేక కౌన్సిలింగ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్లు, పాత నేరస్తులకు సుమారు 6 గంటల పాటు నిరంతరాయంగా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహా కిషోర్ ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు జిల్లాలో నేర నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ విస్తృత ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపడంతో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ చర్యలు కూడా తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో, కష్టపడే తత్వాన్ని

మిగతా .. 2లో..

### సంక్రాంతికి పల్లె సీమల్లో

## అన్న క్యాంటీన్లు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామీణ ప్రజలకు సంక్రాంతి కానుకగా అన్న క్యాంటీన్లు రానున్నాయి. గ్రామీణ ప్రాంతాలైన నియోజకవర్గ, మండల కేంద్రాల్లో 70 క్యాంటీన్లు ఒకేసారి ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వివిధ దశల్లో ఉన్న వీటి నిర్మాణాలు జనవరి 10లోగా పూర్తి చేయనున్నారు. జనవరి 13-15 మధ్య క్యాంటీన్లు ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పట్టణ ప్రాంతాల్లో 205 అన్న క్యాంటీన్లు ప్రారంభించింది. రోజూ వీటిలో మూడు పూటలా కలిపి 2 లక్షల మందికిపైగా

మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# వైద్యంలో రాజీలేదు

రంగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పీపీపీ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద అందించే ఆర్థిక చేయూతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం సూచించిందని అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా వైద్య రంగంలో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద ఇచ్చే 60 శాతం ఆర్థిక మద్దతులో చెరో 30 శాతం చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. వీజీఎఫ్ ద్వారా అరుణాచల్ ప్రదేశ్, ఝార?ండ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఆసుపత్రులు, వైద్య కళాశాలు నిర్మించేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ఇప్పటికే అనుమతులు ఇచ్చిందని చెప్పారు. ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం పీపీపీ విధానాన్ని ప్రోత్సాహిస్తోందని అధికారులు వివరించారు. దీని ద్వారా వైద్య కళాశాలలు, ఆసుపత్రుల వంటి కీలక ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం కావడమే కాకుండా, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్రం అభిప్రాయ పడినట్లు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

**ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి టెండర్ల దాఖలు**

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీలను ముందుకు తీసుకువెళ్లేందుకు అవసరమైన కార్యాచరణతో పనిచేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏపీలో పీపీపీ విధానంలో చేపట్టిన మెడికల్ కాలేజీల నిర్మాణానికి కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా వీజీఎఫ్ సహా ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వం తొలి విడతగా ఆదోని, మదనపల్లి, పులివెందుల, మార్కాపురం మెడికల్ కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను అధికారులు సీఎంకు వివరించారు. నాలుగు మెడికల్ కాలేజీలకు పీపీపీ విధానంలో నిర్మించి, నిర్వహించేలా సెప్టెంబరు 18న ప్రభుత్వం టెండర్లు పిలిచిందని... అక్టోబర్ 6వ తేదీన నిర్వహించిన ప్రీ-బిడ్ సమావేశానికి 6 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొన్నాయని అధికారులు తెలిపారు.

**క్షేత్ర స్థాయిలో బిడ్డర్ల పర్యటన**

అయితే కొందరు బిడ్డర్లు ప్రాజెక్ట్ స్థలాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను అంచనా వేసుకునేందుకు కొంత సమయం కావాలని కోరారన్న విషయాన్ని అధికారులు సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చారు. కొందరు రెండవ ప్రీ-బిడ్ సమావేశాన్ని నిర్వహించాలని కూడా అభ్యర్థించారని... బిడ్డర్ల అభ్యర్థన మేరకు అధికారులు ఆయా సంస్థల ప్రతినిధులకు సైట్ విజిట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అనంతరం అక్టోబర్ 23న నిర్వహించిన రెండవ ప్రీ-బిడ్ సమావేశంలో కూడా బిడ్డర్లు పాల్గొన్నారని... రెండు దశల ప్రీ-బిడ్ సమావేశాల అనంతరం నాలుగు సంస్థలు మరింత సమాచారం కోరాయని అధికారులు వివరించారు. ప్రతి ప్రాజెక్టుకు గరిష్టంగా 50 ఎకరాల కేటాయింపు, డిజైన్ల వివరాలు వంటి అంశాలపై చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని... ఎన్ఎంసి నిబంధనలు అనుసరించి, భూమిని సమర్థవంతంగా వినియోగించుకునేలా డిజైన్లను రూపొందించుకునే స్వేచ్ఛ ఇవ్వాలని, కన్సార్టియం సభ్యుల సంఖ్యను 2 నుండి 3కి పెంచాలని కూడా బిడ్డర్లు కోరితే అంగీకరించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఇదే సందర్భంలో ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ఓ సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. ముందుకు వచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకుని కాలేజ్ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను సూచించారు. అలాగే మిగిలిన కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు... బిడ్డర్లతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**సంజీవని ప్రాజెక్టుపై సమీక్ష**

కుప్పంలో పైలెట్ గా చేపట్టిన సంజీవని ప్రాజెక్టు అమలు పైనా సీఎం అధికారులతో చర్చించారు. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టును అమలు చేసేలా అధికారులు ఎలాంటి కసరత్తు చేస్తున్నారని సీఎం ఆరా తీశారు. కుప్పంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ... వాటికి పరిష్కారం చూపేలా చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులు ఇచ్చేలా రూపొందించిన ఈ ప్రాజెక్టును ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు.

# గాలి స్వచ్ఛంగా లేదు..

న్యాయస్థానం ఆదేశించింది. ఎయిర్ ప్యూరిఫైయర్లను వైద్య పరికరంగా పరిగణించి.. వాటిని 5శాతం జీఎస్టీ శ్లాబులోకి తీసుకొచ్చేలా ఆదేశాలివ్వాలంటూ దిల్లీ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన డివిజన్ బెంచ్ కేంద్రం తీరుపై అసహనం వ్యక్తం చేసింది. "మనం రోజుకు 21వేల సార్లు శ్వాస తీసుకుంటాం. అలాంటప్పుడు గాలి కాలుష్యం వల్ల ఎంత నష్టం జరుగుతుందో ఓసారి లెక్కించండి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌పై స్పందించేందుకు సమయం ఇవ్వాలంటూ ప్రభుత్వం చేసిన అభ్యర్థనపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసింది. "వాయు కాలుష్యం వల్ల వేలాది మంది చనిపోతున్నారు. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి అవసరం. అది అందించలేనప్పుడు కనీసం ఎయిర్ ప్యూరిఫైయర్లనైనా అందుబాటు ధరల్లో ఉంచాలి కదా. ఇలాంటి ఎయిర్ ఎమర్జెన్సీలో జాతీయ భద్రతా చట్టం కింద తాత్కాలిక చర్యలు చేపట్టలేరా? ఎయిర్ ప్యూరిఫైయర్లపై తక్షణం మినహాయింపులు ఇవ్వలేరా?" అని ధర్మాసనం కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై ఈ రోజే తమ స్పందన తెలియజేయాలని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ఆదేశించింది.

# త్వరలోనే తుది నిర్ణయం

అనంతరం ప్యాలెస్ వినియోగంపై వచ్చిన పలు ప్రతిపాదనలను చర్చించామని, తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా సంస్థలు ముందుకొచ్చినట్లు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న రుషికొండ భవనాలు హొటళ్లకు పూర్తి అనుకూలంగా లేవని తెలిపారు. ప్యాలెస్ లపై అదనంగా భవంతులు నిర్మిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వచ్చినట్లు మంత్రులు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలపై మరోసారి ఈనెల 28న ఆన్ లైన్ జీవోఎం మీటింగ్ లో చర్చిస్తామన్నారు.ఆ సమావేశంలో వచ్చే తుది ప్రతిపాదనలను రాష్ట్ర కేబినెట్ ఆమోదం కోసం పంపనున్నామన్నారు. అంతిమంగా హాస్పిటాలిటీ వైపు మొగ్గు చూపుతూ వయబుల్ మోడ్ లో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సబ్ కమిటీ పేర్కొంది. బీచ్ ఫ్రంట్ వినియోగంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తూ మాల్దీవులు, పుదుచ్చేరి తరహా విధానాలను అనుసరిస్తే బాగుంటుందని చర్చించామన్నారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల పర్యాటక శాఖకు భారీ నష్టం వాటిల్లిందని మంత్రులు విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రుషికొండ ప్యాలెస్ ను హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ఇస్తే బాగుంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. కానీ కొంతమంది రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు హొటల్స్ కోసం అదనంగా అడిగారని తెలిపారు. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదని తెలిసిందన్నారు. మిగిలిన 2 ఎకరాలను ఎలా వినియోగిస్తే బాగుంటుందో చర్చించామన్నారు. రుషికొండ ప్యాలెస్ లోని చివరి రెండు బ్లాక్ లు ప్రజలకు ఆర్ట్ గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం, ఇతర అవసరాల కోసం ఉంచుతామన్నారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రజాధనం వృధా అయిందన్నారు. ఇవాళ జరిగిన భేటీలో పర్యాటక శాఖ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలని ఆదేశించామని నివేదిక వచ్చిన అనంతరం తదుపరి భేటీలో నిర్ణయం తీసుకుంటామన్నారు. రుషికొండ ప్యాలెస్ వైట్ ఎలిఫెంట్ లా మారిందని విమర్శించారు. మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ రుషికొండ ప్యాలెస్ ను వినియోగంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మూడవ మంత్రివర్గ ఉపసంఘ భేటీ జరిగిందన్నారు. ప్రస్తుతం రుషికొండ ప్యాలెస్ పై తలబద్దలు కొట్టుకోవడానికి గత ప్రభుత్వ దుర్మార్గం కారణమైందన్నారు. పర్యాటక శాఖకు ఏటా రూ. 7కోట్ల అత్యధిక ఆదాయాన్ని తెచ్చే రిసార్ట్స్ స్థానంలో భవనాలు కూల్చి ప్యాలెస్ కట్టారని తద్వారా ఆదాయం కోల్పోగా ప్రతి నెలా రూ. 25 లక్షల నిర్వహణ భారం పర్యాటక శాఖపై పడిందన్నారు. అందుబాటులో ఉన్న ల్యాండ్ లోనే ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా, ప్రజలకు సందర్శనార్థం ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. సముద్రం ఆటుపోటుల వల్ల రుషికొండ కింద ఉన్న 9 ఎకరాల్లో 2 ఎకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తుందని తెలిపారు. 9 ఎకరాలు ఉందని ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయం చూపించాల్సి ఉందన్నారు. సీఆర్ జెడ్ నిబంధనలను పరిశీలించిన అనంతరం కొండపై 60వేల చదరపు అడుగుల్లో నిర్మణానికి అనుకూలంగా ఉందని తెలిసిందన్నారు. దాన్ని ఎలా వినియోగించాలనే అంశంపై పలు సంస్థలు ముందుకు వచ్చినప్పటికీ వయబుల్ ప్రాజెక్టుపైనే తాము దృష్టి సారించామన్నారు. ప్రధానంగా సంబంధిత స్థలంలో రూమ్స్ నిర్మించి హాస్పిటాలిటీకి వినియోగిస్తే బాగుంటుందని తాము భావిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే రుషికొండ ప్యాలెస్ ను ఎలా వినియోగించుకోవాలన్న దానిపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

# "మన బడి - మన బాధ్యత"

విజయాలు సాధించిన వ్యక్తుల జీవిత చరిత్రలు తెలియజేస్తూ ప్రేరణ కలిగించడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ విద్యార్థులు సరైన అవగాహన లేక అనేక అవకాశాలు చేజార్చుకుంటున్నారన్నారు. విద్యార్థులకు మంచి మార్గదర్శకత్వం, సూచనలు, సలహాలు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు అందించడం వలన భవిష్యత్తుకు గట్టి పునాది పడుతుందన్నారు. అందుకే "మన బడి - మన బాధ్యత" కార్యక్రమాన్ని అమలు చేస్తూ జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామని అన్నారు. అధికారులు స్వీయ అనుభవాలు కూడా విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచడం, మానసిక స్థైర్యం తీసుకురావడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇప్పటంలో పవన్ పర్యటన

ఆయన మాట్లాడారు. ఆమె మనవడి చదువు కోసం ప్రతి నెలా తన వేతనం నుంచి రూ.5వేలు ఇవ్వాలని పవన్ నిర్ణయించారు. అనంతరం నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పవన్ తమ ఇంటికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఇంటికి పెద్ద కుమారుడిలా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారని ఆమె చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారని తెలిపారు.

# అన్న క్యాంటీన్లు

ప్రజలు భోజనం చేస్తున్నారు. ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. పూటకు రూ.5కే ఆహారం సరఫరా చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం 70 మంజూరు చేసింది 7.20 కోట్ల మందికి నగరాలు, పట్టణాల్లో ప్రారంభించిన 205 క్యాంటీన్లలో ఇప్పటి వరకు 7.20 కోట్ల మందికిపైగా పేదలకు ఆహారం అందించారు. వీరిలో అత్యధికంగా 3.16 కోట్ల మంది మధ్యాహ్న భోజనం చేశారు. ఉదయం అల్పాహారం 2.62 కోట్లు, రాత్రిఅల్పాహారం 1.42 కోట్ల మందికి సరఫరా చేశారు. విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అత్యధిక సంఖ్యలో పేదలు వస్తున్నారు.

# పాస్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ కానుక

8,418 మంది పాస్టర్లకు గౌరవ వేతనం నిధులు బుధవారం విడుదల చేశారు. 2024 డిసెంబర్ నుంచి ఈ ఏడాది నవంబర్ వరకు మొత్తం రూ.50.50,80,000ను రాష్ట్ర ప్రభుత్వం పాస్టర్ల ఖాతాలో వేసింది. దీంతో ఒక్కో పాస్టర్‌కు నెలకు రూ.5,000 చొప్పున ఒకొక్కరికి 12 నెలల మొత్తం రూ.60,000 అందించింది.

# వందేభారత్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం

చోటుచేసుకుంది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి 10.10 గంటలకు అకతుమురి హాల్ట్ స్టేషన్‌ను దాటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు వెళుతుండగా రైల్వే ట్రాక్‌పై ఓ ఆటో ఆగి ఉండడాన్ని లోకోపైలట్ గుర్తించారు. వెంటనే అత్యవసర బ్రేకులు వేసి, రైలును ఆపివేశారు (%ఖుఅంవ దీఫ్తుఖతీఫ్ ఫ్తుఖశ్రీం ఱఅ ఖవతీఖుశ్రీఖు%). అయితే రైలు వేగంగా వస్తున్నందువల్ల ఆటోలో కొంత భాగం దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, స్థానిక పోలీసులు ఆటోను పట్టాలపై నుంచి తొలగించారు. ట్రాక్ భద్రతను నిర్ధరించిన అనంతరం రాత్రి 11.15 గంటలకు వందే భారత్ సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. సుధి అనే ఆటో డ్రైవర్ మద్యం మత్తులో తన ఆటోను పట్టాలపై నిలిపివేసి, అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామని పోలీసులు పేర్కొన్నారు. అతడిని అరెస్టు చేసి, విచారిస్తున్నామన్నారు.

# మూడు రోజుల్లోనే అలర్జీ వచ్చింది

అలర్జీ వచ్చింది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా..? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలి" అని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది. కేంద్ర మంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారును ఇప్పటికే నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. పెట్రోల్, ఇథనాల్‌ను కలిపి వినియోగించడాన్నే ఫ్లెక్స్‌ఫ్యూయల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు. దిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. మంగళవారం అతి తీవ్రస్థాయికి దిగజారింది. బుధవారం ఉదయం కాస్త మెరుగుపడింది. ఇదిలాఉంటే.. గతంలోనూ ఆయన దిల్లీ కాలుష్యం గురించి మాట్లాడారు. "నేను రెండు లేదా మూడు రోజులు మాత్రమే దిల్లీలో ఉంటాను. ఇక్కడికి వచ్చినప్పుడు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని ఆలోచిస్తుంటా. నేను ముందే రిటర్న్ టికెట్లను బుక్ చేసుకుంటా" అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

# రౌడీషీటర్లకు, పాత నేరస్తులకు ప్రత్యేక కౌన్సిలింగ్

అలవర్చుకుని, చెడు అలవాట్లు మరియు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజంలో గౌరవంగా జీవించాలని జిల్లా ఎస్పీ గారు హితవు పలికారు. రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. వారి జీవన విధానం, ఉపాధి, నివాస ప్రాంతాలు తదితర వివరాలను పోలీస్ డేటాబేస్లో నమోదు చేసి, వారి రోజువారీ కార్యకలాపాలపై పర్యవేక్షణ చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగించేందుకు, ప్రజల భద్రతే ధ్యేయంగా జిల్లా పోలీసు శాఖ ఇలాంటి అవగాహన, నియంత్రణ చర్యలను నిరంతరం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.ఎం మురళీకృష్ణ, డి.ఎస్.పి( ఎస్ బి) బి.రామకృష్ణ, డీఎస్పీ వై. శ్రీకాంత్, ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి, ఇన్స్పెక్టర్ (త్రీ టౌన్) వి.అప్పారావు, సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పది సూత్రాలే స్వర్ణాంధ్ర సాధనకు కీలకం

- సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు ప్రాధాన్యతాంశాలివే..
- 20 లక్షల ఉద్యోగాల కల్పనకే మొదటి ప్రాధాన్యత
- స్వర్ణాంధ్ర-2047, 10 సూత్రాల అమలుపై నోడల్ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో భాగంగా పౌరులకు మెరుగైన సేవలు వేగంగా అందించేందుకు ప్రతీ ప్రభుత్వ శాఖ ఇండికేటర్లను సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధన కోసం రూపొందించిన పది సూత్రాలను పది మిషన్లుగా నిర్దేశించుకుని పనిచేయాలని సీఎం సూచించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా శాఖల నోడల్ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. మిషన్ ఫ్రేమ్ వర్క్ రూపకల్పన, ఆయా ప్రభుత్వ శాఖలు మెరుగైన పనితీరు కోసం ముఖ్యమైన ఇండికేటర్లను గుర్తించి వాటికి అనుగుణంగా పనిచేయాలని సీఎం సూచించారు. జీరో పావర్టీ మిషన్లో భాగంగా పీ4 విధానాన్ని ముందుకు తీసుకెళ్లటంతో పాటు వాటి అమలును విజన్ మానిటరింగ్ యూనిట్ల ద్వారా పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ కుటుంబమూ సాధికారిత సాధించాలని అలాగే వ్యక్తులకు ఆర్థిక భద్రత కల్పించటమే ఈ మిషన్ ముఖ్య లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రంలో ఉన్న దాదాపు 30 లక్షల బీపీఎల్ కుటుంబాలకు ఎంత ప్రయోజనం కలిగిందో అంచనా వేయాలని సూచించారు. పాపులేషన్ మేనేజ్మెంట్ కు సంబంధించి ఓ విధానాన్ని రూపొందించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. నైపుణ్యాలు ఉద్యోగాల కల్పన అనేది అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని సూచించారు. మొట్టమొదటి ప్రాధాన్యతగా 20 లక్షల ఉద్యోగాలను కల్పించటమే లక్ష్యంగా పని చేయాలన్నారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఈ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో ఉంచాలని సూచించారు. పది సూత్రాలకు సంబంధించిన అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని అన్నారు. కీలక మిషన్ గా నీటి భద్రత అంశంపైనా ప్రధానంగా దృష్టి పెట్టాలన్నారు. నీటి వనరుల సమర్ధ వినియోగంతో పాటు నీటి ఆడిట్ నిర్వహించాలని సూచించారు. నీటి వినియోగంలో ఎక్కడా వివాదాలు లేకుండా చూడాలని.. రెండు తెలుగు రాష్ట్రాలూ సస్యశ్యామలంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో కరవు అనే మాట లేకుండా వరద నీటి నిర్వహణ జరగాలని సూచించారు. టెక్నాలజీ వినియోగంతో... సాగు వ్యయం తగ్గేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిమాండ్ ఆధారిత పంటల ఉత్పత్తి, కోల్డ్ చైన్, ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి అంశాలపై దృష్టి పెట్టి రైతులకు ప్రయోజనం కలిగేలా చూడాలన్నారు. రైతు ఆత్మహత్యల నివారణకు సంబంధించి కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు.

**ఇండికేటర్ల ఆధారంగా లక్ష్యాలు**

రాష్ట్రంలో రవాణా వ్యయాన్ని గణనీయంగా తగ్గించేలా లాజిస్టిక్స్ రంగాన్ని తీర్చిదిద్దాలని సీఎం స్పష్టం చేశారు. రోడ్లు, రైలు, అంతర్గత జలరవాణా, సీ కార్గో, ఎయిర్ కార్గో లాంటి అంశాలతో పాటు కోల్డ్ చైన్ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు లాజిస్టిక్స్ మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. విద్యుత్, ఇంధన వ్యయాల తగ్గించే అంశంపై కూడా దృష్టి పెట్టాలని ఉత్పత్తిదారు-వినియోగదారు అనే విధానంలో అలోచన చేయాలని సూచించారు. రాష్ట్రంలో తయారయ్యే ఉత్పత్తుల నాణ్యత అనేది కీలకమైన అంశమని ప్రొడెక్టు పర్ఫెక్షన్ తో పాటు మేడ్ ఇన్ ఆంధ్రా బ్రాండ్ ను ప్రపంచవ్యాప్తం చేసేలా స్పష్టమైన విధానం ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం అరకు కాఫీని పెద్దఎత్తున ప్రోత్సహిస్తూ బ్రాండ్ చేయగలిగామని సీఎం పేర్కొన్నారు. ట్రేసబిలిటి, సర్టిఫికేషన్ జరిగితే మన వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత నిర్ధారణ అవుతుందని అన్నారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించటంతో పాటు గాలి, నీటి నాణ్యతల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలన్నారు. నెట్ జీరో కాన్సెప్టు పరంగా గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు జిల్లాలు మారాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అలాగే స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సంబంధించి కేంద్ర నిధుల్ని సమర్ధంగా వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఆర్గానిక్ కూరగాయల ఉత్పత్తి చేయాలని ఆలోచన చేస్తున్నట్టు సీఎం వెల్లడించారు. పౌర సేవలు సులభంగా ప్రజలకు అందేలా ప్రభుత్వ శాఖలన్నీ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని.. ఆర్టీజీఎస్ ద్వారా సమాచారాన్ని సమన్వయం చేసుకోవాలన్నారు. విద్యాశాఖ వినియోగంలోకి తీసుకువచ్చిన క్వికర్ యాప్ లాంటి వినూత్న ఆవిష్కరణలు అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, సహా నోడల్ ఆఫీసర్లుగా ఉన్న వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం, 25 డిసెంబర్ 2025




www.viswamvoice.com

# విద్యార్థుల్లో వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన

## జాతీయ వినియోగదారుల దినోత్సవం-2025 - విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం, సన్మాన కార్యక్రమం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో వినియోగ దారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలిపారు. జాతీయ వినియోగ దారుల దినోత్సవం 2025ను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన వక్తృత్వ పోటీలలో (తెలుగు ఇంగ్లిష్) విజేతలకు స్థానిక ఎస్కేవిటి పాఠశాలలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, ఇతర ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమం బుధవారం నిర్వంచడం జరిగింది. 2025 జాతీయ వినియోగదారుల దినోత్సవం ఇతివృత్తంగా "డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం" ను ఎంపిక చేశారు.

పాఠశాల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో

ఇంగ్లీష్ వక్తృత్వ పోటీలో ప్రథమ బహుమతి - పి.తేజస్విని (ఎస్కేవీటీ ఈఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాజమహేంద్రవరం -రూ.5,000,

ద్వితీయ బహుమతి - జె. అవినాష్ (జెడ్పిహెచ్ఎస్, పెద్దేవం) - రూ.3,000,

తృతీయ బహుమతి - ఆర్. నవ్యశ్రీ (లిటిల్ ప్యారడైజ్ స్కూల్) - రూ.2,000 అందుకున్నారు.



ఇంగ్లీష్ వ్యాసరచన పోటీలో

ప్రథమ బహుమతి - ఎస్.తేజస్విని (జెడ్పిహెచ్ఎస్, ప్రభాకర్ నగర్) - రూ.5,000,

ద్వితీయ బహుమతి -వి. హరిచరణ్ (జెడ్పిహెచ్ఎస్, కటకోటేశ్వరం)- రూ.3,000,

తృతీయ బహుమతి - కె. మాధురి (జెడ్పిహెచ్ఎస్, ఓల్డ్ టౌన్, అనపర్తి) - రూ.2,000 పొందారు.

తెలుగు వక్తృత్వ పోటీలో

ప్రథమ బహుమతి - జి.సునీత (జెడ్పిహెచ్ఎస్, పులగుర్త) - రూ.5,000,

ద్వితీయ బహుమతి - కె. భవజ్ఞ శ్రీ (లిటిల్ ప్యారడైజ్ స్కూల్) - రూ.3,000,

తృతీయ బహుమతి - కె. వర్షిణి (ఏపీఎస్డబ్ల్యుఆర్ స్కూల్) -రూ.2,000 అందుకున్నారు.

తెలుగు వ్యాసరచన పోటీలో

ప్రథమ బహుమతి - జి. సూర్య ప్రకాష్ (జెడ్పిహెచ్ఎస్, గోపాలపురం) - రూ.5,000,

ద్వితీయ బహుమతి - పి.భాగ్య చరణ్య (ఏపీఎస్డబ్ల్యుఆర్ స్కూల్) - రూ.3,000,

తృతీయ బహుమతి - కె. వైష్ణవి (జెడ్పిహెచ్ఎస్, రఘుదేవపురం) - రూ.2,000 పొందారు.

జూనియర్ కళాశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో (తెలుగు మీడియం)

పి. వీరబాబు (ప్రభుత్వ జూనియర్ కళాశాల, గోకవరం) - ప్రథమ బహుమతి రూ.5,000,

టి. యశస్విని (ప్రభుత్వ జూనియర్ కళాశాల (బి), కొవ్వూరు) - ద్వితీయ బహుమతి రూ.3,000,

జి. గోపిక (ప్రభుత్వ జూనియర్ కళాశాల, యెర్నగూడెం) - తృతీయ బహుమతి రూ.2,000 సాధించారు.

ఇంగ్లీష్ మీడియం వ్యాసరచనలో వి. మణికంఠ (లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజమహేంద్రవరం) - ప్రథమ బహుమతి రూ.5,000, పి.సౌజన్య (ప్రభుత్వ జూనియర్ కళాశాల, గోకవరం) - ద్వితీయ బహుమతి రూ.3,000, ఎన్.జ్యోత్స్న (ప్రభుత్వ జూనియర్ కళాశాల, యెర్నగూడెం) - తృతీయ బహుమతి రూ.2,000 అందుకున్నారు.

జూనియర్ కళాశాల వక్త ృత్వ పోటీల్లో తెలుగు మీడియంలో వై.శృతి (ప్రభుత్వ జూనియర్ కళాశాల (బి), కొవ్వూరు) - ప్రథమ బహుమతి రూ.5,000, వి. మణికంఠ (ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజమహేంద్రవరం) - ద్వితీయ బహుమతి రూ.3,000, ఎస్. దివ్య (ప్రభుత్వ జూనియర్ కళాశాల, రంగంపేట) - తృతీయ బహుమతి రూ.2,000 సాధించారు. ఇంగ్లీష్ మీడియంలో బి. సత్య (ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధవలేశ్వరం) - ప్రథమ బహుమతి రూ.5,000, జి. కీర్తిక (ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాజమహేంద్రవరం) - ద్వితీయ బహుమతి రూ.3,000, జెషన్ముఖ్ (ప్రభుత్వ జూనియర్ కళాశాల (జి), నిడదవోలు) - తృతీయ బహుమతి రూ.2,000 పొందారు.

### ఐటీడీఏ కాంట్రాక్ట్ పనులు

# ఆదివాసిలకు కేటాయించాలి

## ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డికి వినతి పత్రం అందించిన ఆదివాసీలు



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం, రంపచోడవరం నందు ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డికి రంపచోడవరం ఐటీడీఏ, చింతూరు ఐటీడీఏల పరిధిలో ఆదివాసీ నిరుద్యోగులు వేలాదిమంది ఎటువంటి ఉద్యోగం, స్వయం ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ యువతీ యువకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కావున ఐటీడీఏల పరిధిలలో కాంట్రాక్టర్ వర్కులు ఆదివాసి నిరుద్యోగులకు ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించాలని,పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం 42 గ్రామాలు సర్వం కోల్పోయారన్నారు.దేవీపట్నం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇందుకూరు గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారు.కానీ కళాశాలలో చదువుకుంటున్న ఆదివాసీ విద్యార్థులకు కళాశాలకు అనుబంధంగా హాస్టల్ ఏర్పాటు చేయలేదన్నారు.హాస్టల్ ఏర్పాటు చేస్తున్నట్టు వార్డెన్ను నియమించినట్టు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రంపచోడవరం వారు ఉత్తర్వులు పంపించారు. కానీ నేటికీ హాస్టల్ ఏర్పాటు చేయలేదని తెలియజేశారు. కావున తక్షణమే స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా హాస్టల్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు అంద జేశాము.ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్, రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,వంతు బాలకృష్ణ,గంపా నాగరాజు, గుమ్మడి లోవప్రసాద్,ముర్ల సూర్య రెడ్డి,ముర్ల రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### పోటీలతో విద్యార్థుల్లో

# నైపుణ్యాన్ని పెంచుకోవచ్చు

- జాయినరీ పోటీలలో అనూష అత్యుత్తమ ప్రతిభ
- ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలకు గోల్డ్ మెడల్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ నందు ఆదిత్య మహిళా కళాశాల విద్యార్థిని అనుషా గోల్డ్ మెడల్ కై వసం చేసుకుంది. ఇండియా స్కిల్ డెవలప్మెంట్ నిర్వహించిన జాయినరీ పోటీలలో అనూష అత్యుత్తమ ప్రతిభను కనబరిచింది. ఈమెకు గోల్డ్ మెడల్ తో పాటు సర్టిఫికెట్ అందచేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక కళాశాలలో జరిగిన సభలో ప్రిన్సిపాల్ ఎస్. ఎన్. రెహమాన్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఇటువంటి పోటీలను ప్రోత్సాహించడం తో విద్యార్థులలో వారియొక్క నైపుణ్యాన్ని మరియు వారి అంతరంగిక టాలెంట్ ను బయటకి కనబరాచడానికి ముఖ్యంగా ఆడపిల్లల విషయం లో చాలా ఉపయోగ పడుతుందని, ఇలాంటి మరెన్నో పోటీలను దయచేసి గవర్నమెంట్ వారు భవిష్యత్తులో ప్రోత్సాహించాలని మహిళా కళాశాల ప్రిన్సిపాల్ గా కోరుకొంటూ ఇలాంటి విజయాలు విద్యార్థులలో క్రమశిక్షణ, లక్ష్య సాధాన వంటివి అలవాడతాయ్ అని ఇవన్నీ చదువుకు కూడా ఉపయోగ పడతాయని మరియు కమ్యూనికేషన్ స్కిల్స్, టీం వర్క్ పెరుగుతాయని ఇవి ఉద్యోగ సాధనకు ఎంతగానో ఉపయోగ పడతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక మరియు విజ్ఞాన పోటీలలో చురుగ్గా పాల్గొవాలని ఇవన్నీ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయాన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన అనూషా ని కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, డైరెక్టర్ సుగుణ రెడ్డి మరియు అకాడమిక్ డైరెక్టర్ బి. ఈ. వి.ఎల్. నాయుడు తో పాటు కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

### సూచనలు సలహాలేనా

# పరిష్కార నివేదికలు లేవా...

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో తహసిల్దార్ సమావేశం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట తహసిల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన అన్ని జాతీయ రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సహాయ ఓటరు నమోదు అధికారి మరియు తహశీల్దార్ పి.తేజేశ్వరరావు బుధవారం మధ్యాహ్నం సమావేశం నిర్వహించారు. మండపేట నియోజక వర్గం నెం.48 ఓటరు నమోదు అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలక్టర్, కె.ఆర్.ఆర్.సి.పి.కృష్ణమూర్తి ఆదేశాలతో ఏర్పాటు చేసిన మండపేట నియోజకవర్గంలో అందరు జాతీయ రాష్ట్ర గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల దరఖాస్తులు ఫారం-6,7,8 లకు సంబంధించిన స్టేటస్, క్లెయిమ్స్ స్టేటస్, స్పెషల్ ఇన్ టెన్సివ్ రివిజన్ కి సంబంధించి ఓటర్ల మ్యాపింగ్ వివరములు, ఓటరు లిస్టు నందు చిన్నగా, స్పష్టంగా కనిపించని ఫోటోలు గురించి తెలియజేసియున్నారు. తెలుగుదేశం పార్టీ టేకి వెంకటేష్ ఓటర్ల జాబితా నందు ఇంటి నెంబర్లు సరిచేయవలసినదిగాను, భారతీయ జనతా పార్టీ మద్దాల సుబ్బారావు టిడ్కోలో నివాసం ఉంటున్న వారికి దగ్గరలో వున్న పోలింగ్ స్టేషన్ నకు ఓట్లు బదిలీ చేయవలెనని, వైఎస్ఆర్సీపీ ఐటి వింగ్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు మాట్లాడుతూ ప్రతినెల ఏర్పాటు చేస్తున్న ఎన్నికల సమావేశాలలో మేము ఇస్తున్నటువంటి సలహాలు సూచనలను జిల్లా రాష్ట్ర ఎన్నికల అధికారుల ద ృష్టికి తీసుకెళుతున్నారే కానీ పరిష్కార నివేదికను ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల సమావేశాల్లో లేవనెత్తుతున్న సమస్యలకు కాల పరిమితి అంటూ ఏమీ లేదా అని ప్రశ్నించారు. ప్రతినిధులు సూచించిన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని తాహసిల్దార్ తేజేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో మేడపాటి రవీంద్ర రెడ్డి, మత్సా నాగబాబు, సి.పి.ఎం.పార్టీ కె.కృష్ణవేణి, మండపేట మునిసిపల్ కార్యాలయం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కె.శ్రీరమ్య, సీనియర్ అసిస్టెంట్ వై.శ్రీనివాసు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ పున్నంరాజు అవతార్ మెహర్ బాబా, ఎన్నికల ఆపరేటర్లు సందీప్, ఎం.నిఖిత పాల్గొన్నారు.

### పలు కుటుంబాలకు

# జక్కంపూడి పరామర్శ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజక వర్గంలోని కోరుకొండ సీతానగరం మండలా లలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాల ను వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా పరామర్శించి, నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. బుధవారం మండలంలోని కాపవరం, మధురపూడి, బూరుగుపూడి, గాడాల, జంబూపట్నం గ్రామాలలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి, వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కంటే వినయ్ తేజ, కొండపల్లి దుర్గారావు, గణేశుల పోసియ్య, పిట్టా కృష్ణ, బొరుసు బద్రి, నీరుకొండ బాబ్జి, బలా రామకృష్ణ, ఇందుగుమిల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు నేర్పిన నైతిక విలువలు విద్యార్థులకు ఎంతో అవసరం

## విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

## ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు, నాటికల ప్రదర్శనలు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** యేసుక్రీస్తు చూపిన ప్రేమ, త్యాగం, క్షమాభావం మానవాళికి ఆదర్శనీయమని, ఇలాంటి పండుగలు విద్యార్థుల్లో ఐక్యత, సౌభ్రాతృత్వం, మానవత్వాన్ని పెంపొందిస్తాయని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్పర్సన్ డాక్టర్ మల్లిడి శేషవేణి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో గల విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్ పర్సన్ డాక్టర్ మల్లిడి శేషవేణి లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తొలుత ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అమ్మి రెడ్డి మాట్లాడుతూ, క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, ప్రేమకు ప్రతీక, శాంతికి సంకేతం, త్యాగానికి గొప్ప ఉదాహరణ అని విద్యార్థులకు వివరించారు. యేసుక్రీస్తు బోధనలు మానవ జీవితానికి మార్గదర్శకం అని, వాటిని విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. అనంతరం డాక్టర్ మల్లిడి శేషవేణి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ద్వారా యేసుక్రీస్తు చూపిన ప్రేమ, త్యాగం, క్షమాభావం మానవాళికి ఆదర్శనీయమని, ఇలాంటి పండుగలు విద్యార్థుల్లో ఐక్యత, సౌభ్రాతృత్వం, మానవత్వాన్ని పెంపొందిస్తాయని వివరించారు. తదుపరి హెడ్మిస్ట్రెస్ ఎం. త్రివేణి మాట్లాడుతూ, విద్యతో పాటు మంచి ఆలోచనలు, మంచి నడవడిక విద్యార్థుల సర్వాంగీణ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పాఠ్యాంశాల తో పాటు క్రీస్తు నేర్పిన నైతిక విలువలు కూడా విద్యార్థులకు అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన క్రిస్మస్ గీతాలు, నృత్యాలు, నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, స్కూల్ ప్రాంగణం క్రిస్మస్ అలంకరణలతో పండుగ శోభను సంతరించుకుని సందడి వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో విజ్ఞాన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్‌తో దోస్తీ.. జగన్‌కు మేలేనా!?

తెలుగు రాష్ట్రాల్లో మాజీ ముఖ్యమంత్రులైన వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి, బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ మధ్య బలపడుతున్న బంధం రాజకీయంగా ఆసక్తిరేపుతోంది. ఇద్దరూ ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడే వీరి మధ్య స్నేహ బంధం మొగ్గతొడిగినా.. తాజా పరిణామాల మధ్య ఒకరికొకరు సహకరించుకోవాల్సిన పరిస్థితులతో రాజకీయాలలో ఎటువంటి మలుపులు చోటుచేసుకోనున్నాయనే ఉత్కంఠ రేగుతోంది. ప్రస్తుతం పొత్తు రాజకీయాలకు దూరంగా ఉంటున్న జగన్, కేసీఆర్ భవిష్యత్తులో పొత్తు పెట్టుకుని పనిచేస్తారా? లేక ఒకరికొకరు అండగా నిలుస్తూ ఎవరికి వారే రాజకీయంగా పావులు కదుపుతారా? అనే చర్చ ఎక్కువగా జరుగుతోంది. రెండు రోజుల క్రితం ఏపీ మాజీ సీఎం జగన్ రెడ్డి జన్మదినం సందర్భంగా తాడేపల్లిలో వైసీపీ కార్యాలయం వద్ద వేసిన పోస్టరులో కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు పెట్టడం, అదేవిధంగా ఎన్నడూ లేనట్లు హైదరాబాద్ లో కూడా జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం కూడా రాజకీయంగా ఆసక్తికరంగా మారిందని అంటున్నారు. %ూశ్రీంశీ =ఘుం - ం-1దీ% నుంచి గ్రీన్ కార్డు దిశగా వెళ్తున్న భారతీయులకు 'పబ్లిక్ ఛార్జ్' సెగ! తాజా పరిణామాలతో మాజీ సీఎంలు జగన్, కేసీఆర్ మధ్య స్నేహం బలపడిందనే సంకేతాలు కనిపిస్తున్నాయని అంటున్నారు. దాదాపు రెండేళ్ల విరామం తర్వాత మీడియాతో సుదీర్ఘంగా మాట్లాడిన తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్.. తన స్వరాష్ట్రం కన్నా ఏపీ వ్యవహారాలపై ఎక్కువగా మాట్లాడటం కూడా కొత్త సందేహాలకు తావిస్తోందని అంటున్నారు. అయితే ఈ



సరికొత్త రాజకీయం వల్ల ఎవరికి ప్రయోజనం అన్న చర్చ జరుగుతోంది. ఏపీలో అధికార పార్టీ టీడీపీని తీవ్రంగా వ్యతిరేకించే కేసీఆర్.. ఎక్కువగా ఏపీ వ్యతిరేక భావ జాలంలోనే రాజకీయాలు చేస్తూ వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీని వెనకేసుకు రావడమో లేక ఆ పార్టీని బలపరచడమో వల్లనో కేసీఆర్ కు రాజకీయంగా ఏమైనా ప్రయోజనం ఉంటుందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో రాజకీయంగా ఎదురీదుతున్న బీఆర్ఎస్ దేశంలో తటస్థ రాజకీయాలను ఎంచుకుంది. ఇండి కూటమిలోని కాంగ్రెస్ పార్టీకి విపక్షంగా ఉన్న బీఆర్ఎస్.. అటు బీజేపీకి దగ్గర కాలేకపోతోంది. ఇక మూడో ప్రత్యామ్నాయం కూడా లేక తెలంగాణలో ఒంటరిగా మిగిలిపోయింది.

ఇటు ఏపీలో కూడా వైసీపీ ఇదే పరిస్థితి ఎదుర్కొంటోంది. ఎన్డీఏ కూటమి వల్ల అధికారం కోల్పోయిన వైసీపీ.. రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ తో చేతులు కలిపే సాహసం చేయలేకపోతోంది. అదే సమయంలో రాష్ట్ర విభజనకు కారణమైన బీఆర్ఎస్ పార్టీతో కలిసి నడిచి ప్రయత్నంపైనా తర్జనభర్జన పడుతోందని అంటున్నారు. టీడీపీ వ్యతిరేక భావజాలంతో ఇరుపార్టీల కేడర్ ఒక్కటిగా మాటలు ఆడుతున్నా.. రాజకీయంగా ఎదురయ్యే పరిణామాలను అంచనా వేసిన తర్వాతే.. బీఆర్ఎస్ తో బహిరంగ దోస్తీ చేయాలని పార్టీ నేతలు సూచిస్తున్నారు. పార్టీ అధినేత జగన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వేసిన ఫ్లెక్సీపై రాష్ట్రంలో ఎలాంటి చర్చ జరుగుతోందన్న విషయాన్ని ముందుగా తెలుసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ తన రాజకీయం కోసం ఎవరినైనా వాడుకుంటారని, తెలంగాణ భావజాలాన్ని రగిల్చడానికి ఆయన చంద్రబాబును బూచిగా చూపుతారని అంటున్నారు. ఇదే సమయంలో చంద్రబాబు వ్యతిరేక రాజకీయాలు చేస్తున్న వైసీపీని కేసీఆర్ వాడుకునే ప్రయత్నం చేస్తున్నట్లు చెబుతున్నారు. వైసీపీ ద్వారా కేసీఆర్ కు ప్రయోజనం తప్పితే.. ఆయన ద్వారా వైసీపీకి ఎలాంటి మేలు ఉండదని పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. మాజీ సీఎం జగన్ రెడ్డితో సత్సంబంధాలు కొనసాగించడం వల్ల తెలంగాణలో రెడ్డి సామాజికవర్గం కేసీఆర్ కు దగ్గరయ్యే పరిస్థితి ఉందని, కానీ, కేసీఆర్ వల్ల ఏపీలో ఏ వర్గం జగన్ కు దగ్గరయ్యే అవకాశం కనిపించడం లేదని అంటున్నారు. అదే సమయంలో రాష్ట్ర విభజనకు కారణంగా కాంగ్రెస్ ను ద్వేషిస్తున్న మాదిరిగానే కేసీఆర్ ను మెజార్టీ ప్రజలు చీదరించుకుంటున్నారని, అది గమనించకుండా కేసీఆర్ రాజకీయ వ్యూహంలో వైసీపీ ఇరుక్కుంటే అసలుకే ప్రమాదం వస్తుందని అంటున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

గురువారం, 25 డిసెంబర్ 2025
www.viswamvoice.com






### జల జీవన్ మిషన్ ద్వారా

# గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ ఇంటికి కుళాయి

## జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ జిల్లా వాసుల త్రాగునీటి అవసరాలను తీర్చడమే లక్ష్యంగా జల జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత త్రాగునీటిని సరఫరా చేసే కార్యక్రమంలో భాగంగా కోనసీమ జిల్లాకు వాటర్ గ్రిడ్ పథకం ద్వారా రూ 1,650 కోట్ల లతో ప్రాజెక్టును కేంద్రం మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు కోనసీమ జిల్లాకు బొబ్బర్లంక నుండి పైప్లైన్ల ద్వారా సురక్షిత త్రాగునీటిని చిట్ట చివరి స్థాయి వరకు సరఫరా చేసేందుకై పైప్లైన్ ఏర్పాటు కై సంబంధిత ఇంజనీర్లు అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకే తల మానికమైన ఈ ప్రతిష్టాత్మక మైన ప్రాజెక్టు నిర్వహణకు అధికారులు పూర్తి సమన్వయం వహించాలన్నారు. జిల్లాలో త్రాగునీటి పైప్‌లైన్ ద్వారా నీటిని సరఫరా చేయడానికి కార్యాచరణ సిద్ధమైందన్నారు. మెగా ఇంజనీరింగ్ వారు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నిర్మిస్తున్నారన్నారు. మెగా ఇంజనీరింగ్ వారు రూపొం దించిన పైప్లైన్ ఏర్పాటు పవర్ పాయింట్ ప్రజెంటే షన్ను ముందుగా జిల్లా కలెక్టర్ తిలకించారు రహదారులు భవనాలు విభాగం వారు ఏర్పాట్లు రోడ్లు వెంబడి వేస్తున్న పైప్ లైన్ కు సంబంధించి రోడ్ల క్రాసింగ్ తాలూకు నష్టాలను అంచనా వేసి నివేదిక సమ ర్పించాలన్నారు. జల వనరులు శాఖ వారు కాలువలు వెంబడి పైప్ లైన్ ఏర్పాట్లులో నష్టాలను గణించాలన్నారు ఏపీఈపీ డీసీఎల్ వారు పైప్లైన్ ఏర్పా టు సంబంధించి విద్యుత్ స్తంభాలను మార్పు చేయా లన్నారు. సాధ్యమైనంత వరకు కాలువలు రోడ్లు వెంబడి ఉన్న ప్రభుత్వ స్థలాలలో పైప్ లైన్ ఏర్పా ట్లు చేపట్టా లన్నారు కాలువలు రోడ్లు మరమ్మత్తు పనులలో జియో టెక్స్టైల్ ఉపయోగించి రోడ్లు కాలువ ఏటి గట్ల మన్నికను సాధారణం కన్నా 5 సంవ త్సరాలు పాటు పెంచాలన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసిన నీటిని స్థిరంగా అందించ డమే ప్రధాన ఉద్దేశమన్నారు. స్థానికంగా కాలువల ద్వారా సేకరించి శుద్ధిచేసి త్రాగునీటిని సరఫరా చేస్తున్నప్పటికీ అంత శ్రేయస్కారంగా లేకపోవడంతో నేరుగా గోదావరి నీటిని శుద్ధి చేసి పైప్ లైన్ ద్వారా సరఫరా చేయ డానికి ప్రభుత్వం సంకల్పిం చిందన్నారు. ఈ ప్రాజెక్టు నీటి నాణ్యతను మెరుగు పరిచి కోనసీమ ప్రజానీకం ఆరోగ్య వంతమైన జీవనాన్ని గడిపేందుకు దోహదపడ నున్నదన్నారు జిల్లా వ్యా ప్తంగా గ్రామాలకు, సముదాయాలకి మేజర్, సబ్ పైప్ లైన్ ద్వారా సరఫరా చేస్తా రన్నారు. ముఖ్యంగా గ్రామీణ త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.శ్రీకర్, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ఏవీఎస్ రాజన్, జల వనరుల శాఖ ఎస్ఈ పి.గోపీనాథ్ డ్రైనేజీ విభాగం ఈఈ ఎంవివి కిషోర్, పంచా యతీరాజ్ ఎస్ఈ పులి రామకృష్ణారెడ్డి, ఆర్ అండ్ బి ఎస్‌సి బి.రాము, ఆర్డ బ్ల్యూఎస్ డీఈ పద్మనాభం, మెగా ఇంజనీరింగ్ ప్రతినిధి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో ఉత్సాహంగా పాల్గొని క్రిస్మస్ గీతాలు పాడిన చిన్నారులు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రియదర్శిని బాలవిహార్ స్వర్ణోత్సవవేళ అరుదైన అపురూప అపూర్వ గ్రీటింగ్ కార్డుల ప్రదర్శన దశాబ్దలుగా విద్యార్థులు ఇచ్చిన గ్రీటింగ్ కార్డులతో వినూత్నరీతిలో క్రిస్మస్ వాల్ అలంకరణ ఒకప్పుడు క్రిస్మస్ తో మొదలై సంక్రాంతి వరకు దేశ ప్రజలు శుభాకాంక్షల రూపంలో గ్రీటింగ్ కార్డులు పంచుకోవడాన్ని ఎంతో గొప్పగా భావించేవారు. మధ్యలో జనవరి ఒకటిన మరింత విస్తృతంగా పంచుకునేవారు. ఆ నెల రోజులు ఫ్యాన్సీ షాపులన్నీ గ్రీటింగ్ కార్డుల షాపులుగా మారిపోయేవి. అనేకంగా బోలెడు సరికొత్త తాత్కాలిక గ్రీటింగ్ కార్డుల షాపులు వెలిసేవి. నూతన సంవత్సరమంటే గ్రీటింగ్ కార్డుల పండుగ అనిపించేంతగా స్కూళ్లలోనూ, ఆఫీసుల్లోనూ, వ్యాపార సంస్థలలోనూ అన్ని చోట్ల ప్రజలు ఈ గ్రీటింగ్ కార్డులను ఎవరి స్థాయికి తగినవి వారు కొని పరస్పరం పంచుకునేవారు. కొందరు తామే ప్రత్యేకంగా డ్రాయింగులు,చిత్రాలు గీసి స్వంతంగా తయారు చేసి పంచేవారు. యూనిసెఫ్ వంటి సంస్థలు గ్రీటింగ్ కార్డుల ముద్రణ చేపట్టి ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్ చేసి వాటిని అమ్మగా వచ్చే మొత్తాన్ని చైల్డ్ వెల్ఫేర్ కి ఉపయోగించేవి. ఇప్పటికీ ఆపని కొన సాగుతోంది. ప్రియదర్శిని బాలవిహార్ స్థాపించాకా మొదటి దశాబ్దంలో పలు సందరాలేలో పిల్లలు, తల్లి దండ్రులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఎంతో అభిమానంతో ఇచ్చిన అనేక గ్రీటింగ్ కార్డులను సంస్థ కరస్పాండెంట్ అద్దంకి బుద్ధ చంద్ర దేవ్ తన సేకరణలలో భాగంగా పదిలపరచి ఉంచారు. వాటిలో దేవుళ్ళు, పువ్వులు, చిన్నపిల్లల చిత్రాలు, సీనరీస్, ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, సినిమా హీరోలు ఇలా అనేకం ఉన్నాయి. మొదట్లో కొన్నింటిని ఒక ఆల్బమ్‌గా మలిచారు. ఐతే ఆతర్వాత మరో ఇరవై ఏళ్లలో మరెన్నో పోగయ్యాయి. పిల్లలు, తదితరులు ఎంతో అభిమానంతో ఇచ్చే అందమైన అపురూపమైన గ్రీటింగ్స్ ను చెత్తలో పారెలేకపోయే వాణని ఆయన అంటారు. అలా పదిల పరచిన వాటిలో కొన్నిటిని ఇప్పుడు ఈ స్వర్ణోత్సవ వేళ క్రిస్టమస్ మరియు న్యూ ఇయర్ డెకరేషన్లో ఉపయోగించారు. ఒకప్పటి ఆ అపురూప శుభాకాంక్షలలోని కొన్నింటి అందాలు ప్రియదర్శిని బాలవిహార్ స్వరో?త్సవ వేళ అందరి సందర్శనార్థం ఒకచోట చూడముచ్చటగా కొలువు తీరాయి. దశాబ్దన్నర కాలంగా మొబైల్స్ పుణ్యమా అని గ్రీటింగ్ కార్డులు పంచుకోవడం అనే సంప్రదాయం దాదాపు కనుమరుగయ్యింది. బుద్ధ చంద్రదేవ్ దాచిన వాటిల్లో పిల్లలు ఇచ్చిన వాటితో బాటు అనేకమంది మిత్రులు, పుస్తక కంపెనీలు, కొందరు ప్రముఖులు పోస్టులో పంపినవి కూడా ఉన్నాయి. తమ విద్యాసంస్థలో కొత్తపేట మరియు కొత్తపేట పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది చదువుకున్నారని ఈ గ్రీటింగ్ కార్డులలో 90 శాతం వారు ఎంతో గౌరవాభిమానాలతో ఇచ్చినవేనని ఇప్పుడు మరొకసారి వారందరికీ ఈ రూపంలో ధన్యవాదాలు తెలుపుకునే అవకాశం వచ్చిందనీ బుద్ధచంద్రదేవ్ అన్నారు. ప్రియదర్శిని బాలవిహార్లో ఈ రోజు ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన జనవరి రెండవ తేదీ సాయంత్రం వరకు ఉంటుందని ఉత్సాహ వంతులందరూ ఏ సమయం లోనైనా తిలకించవచ్చని స్కూల్ అకడమిక్ డైరెక్టర్ అద్దంకి సాహిత్య అన్నారు.

# బాల్య వివాహాల నివారణకు విద్యార్థులే నాయకత్వం వహించాలి

**బాల్య వివాహాల నివారణకు 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం - రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో న్యాయం అవగాహన సదస్సు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న అనపర్తి బార్ అసోసియేషన్ కౌన్సిల్ సెక్రటరి రమణమూర్తి**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** విద్యార్థులు బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ, వాటిని అరికట్టడంలో బాధ్యత వహించి, ప్రభుత్వాలకు సహకరిస్తూ నాయకత్వ లక్షణాలను అలవరుచు కోవాలని ప్రముఖ న్యాయవాది, అనపర్తి బార్ అసోసియేషన్ కౌన్సిల్ సెక్రటరి టి.వి.వి.రమణమూర్తి జూనియర్ కళాశాల విద్యార్థులకు సూచించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పారాలీగల్ వాలంటీర్ షేక్ సుభాన్ బిబి ఆద్వర్యంలో ప్రిన్సిపాల్ ఎం.రామారావు అధ్యక్షతన విద్యార్థులకు బుధవారం న్యాయం అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనపర్తి బార్ అసోసియేషన్ కౌన్సిల్ సెక్రటరి టి.వి.వి.రమణమూర్తి, ఐసిడిఎస్ చెల్లూరు, మాచవరం సెక్టార్ సూపర్వైజర్లు ఈశ్వరి, విష్ణు కుమారిలు, రాయవరం గ్రామ సర్పంచ్ చందమల్ల రామకృష్ణ, రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వుండవిల్లి రాంబాబులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తొలుత పి.ఎల్.వి సుభాన్ బీబీ మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణకు నవంబర్ 27 2025 నుండి మార్చి 8 2026 వరకు 100 రోజుల పాటు బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్లు విష్ణుకుమారి, ఈశ్వరి లు మాట్లాడుతూ బాల్యంలోనే వివాహం జరగడం వలన బాలికల ఆరోగ్య పరిస్థితి క్షీణించి బలహీనమైన పరిస్థితికి చేరతారని, బాల్యవివాహాలు చట్ట ప్రకారం నేరమని విద్యార్థులకు వివరించారు. చిన్న వయసులో చేసుకునే పెళ్లి పలు ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుందని గ్రామ సర్పంచ్ రామకృష్ణ, ఉండవల్లి రాంబాబులు వివరించారు. తదుపరి ప్రముఖ న్యాయవాది రమణమూర్తి భారతదేశంలో 2006వ సంవత్సరానికి ముందు బాల్య వివాహాలు అధికంగా జరిగాయని వాటి వలన ఏర్పడిన అనేక దుష్ఫలితాలు ఎందరినో బాధిస్తున్నాయని పలు ఉదాహరణలతో వివరించారు. భారతదేశంలో ఒడిస్సా లోని సుమారు 345 గ్రామాలు బాల్య వివాహాలను నిషేధించాయని వివరించారు. ఇంటర్మీడియట్ ప్రాయం అన్ని తెలుసు అనుకునే, ఏమీ తెలియని ప్రాయమని, సాంకేతికతను ఉపయోగించి ఉన్నత స్థాయికి చేరాలి తప్ప, అన్ని విధాల వెనకబడి పోయేలా మారకూడదని హెచ్చరించారు. చదువును కేవలం నామమాత్రానికి కాక, సమాజం మేలుకు ఉపయోగపడేలా ఉపయోగించాలని బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రభుత్వం చేస్తున్న చర్యలకు సహకారం అందించి పోలీసులకు లేదా అంగన్వాడీ కార్యకర్తలకు తెలపాలని విద్యార్థులను కోరారు. బాల్య వివాహాలు చేసినట్లయితే రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయల జరిమానాలు విధింపబడతాయని వివరించారు. తమ చుట్టూ ఉన్న పరిస్థితులను దుర్గంధాలు వెదజల్లె పెంట కుప్పలుగా కాక, సుగంధాలు పంచే పూలవనం లా ఉండేలా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. యువకులు సైతం వెకిలి మాటలు, అల్లరి చేష్టలకు కాక మంచి జీవితం ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నం చేయాలని కోరారు. అనంతరం అందరూ కలిసి బాల్య వివాహాల నివారణకు సహకరిస్తామని సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి కోర్టు సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వక్తృత్వ పోటీలో కళాశాల విద్యార్థిని బి.సత్యకు ప్రథమ స్థానం



**క్యాష్ ప్రైజ్, ప్రశంస పత్రం అందజేత**

**ధవళేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ వినియోగ దారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల రాజమహేంద్ర వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్ విద్యార్థుల జిల్లా స్థాయి వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల కార్యక్రమాన్ని బుధవారం ఉదయం ఎస్.కె.వి.టి. స్కూలు దానవాయిపేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని బి.సత్య వక్తృత్వ పోటీలో జిల్లా ప్రథమ స్థానం సాధించినందుకు గాను సివిల్ సప్లై కలెక్టర్, ఆర్. ఐ . ఓ.,డి. ఐ.ఈ.ఓ. మరియు తదితర అధికారుల చేతుల మీద గా బి.సత్య ఐదు వేల క్యాష్ ప్రైజ్ మరియు ప్రశంస పత్రంను అందుకున్నది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు కాకినాడ జిల్లా ఇంటర్ విద్య అధికారిణి ఐ.శారద మరియు అధ్యాపకులు, తోటి విద్యార్థిని, విద్యార్థులు బి.సత్యకు అభినందనలు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకి ధన్యవాదములు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంట్ కమిటీలో కొత్తపేట నియోజకవర్గం నుండి ముత్యాల బాబ్జి ఉపాధ్యక్షుడు మారిశెట్టి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షుడు వంటిపల్లి సతీష్ కార్యనిర్వాహక కార్యదర్శి మాసాబత్తుల ఆనందరావు అధికార ప్రతినిధి వక్కపట్ల లక్ష్మీ సువర్చల, కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ మీడియా కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు పార్టీ ఇంఛార్జ్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకి ధన్యవాదములు తెలియజేశారు.

# శాంతి ప్రేమ భావాలను పంచడమే క్రీస్తు సందేశం

## ఎంపీఎస్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** శాంతి ప్రేమ భావాలను పంచడమే క్రీస్తు సందేశం అని ఎంపిఎస్ విద్యాసంస్థల డైరెక్టర్ వల్లూరి చిన్నారావు పేర్కొన్నారు. మండపేట పబ్లిక్ స్కూల్ లో బుధవారం క్రిస్టమస్ సంబరాలు కోలాహలంగా నిర్వహిం చారు. ఎంపిఎస్‌లో ఏ పండుగనైనా ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలియజేస్తూ ఎంపిఎస్ విద్యాసంస్థల డైరెక్టర్ వల్లూరి చిన్నారావు అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే క్రిస్టమస్ క్రైస్తవుల అత్యంత ముఖ్యమైన పండగ అని, ప్రపంచ దేశాలలో ఉన్న క్రైస్తవులందరూ ఈ డిసెంబర్ 25 న అనగా క్రీస్తు పుట్టినరోజున మిక్కిలి ఆనందోత్సాహాలతో వేడుకగా జరుపుకుంటారని స్కూల్ ప్రిన్సిపాల్ సిరిల్ల గణేష్ తన ప్రసంగంలో వివరించారు. క్రీస్తు జననం సన్నివేశాన్ని కళ్ళకు కట్టినట్లు చూపిస్తూ విద్యార్థులు డాన్సలతో, పాటలతో అలరించారు. ఈ వేడుకలో స్కూలు, కాలేజీల ప్రిన్సిపాల్స్ దేవళ్ళ సాయి గంగాధర్, గణేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### కోనసీమ జిల్లా మరోసారి

# రాష్ట్ర వ్యాప్తంగా తన ప్రతిభను చాటుకుంది

## అభినందించిన జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా తన ప్రతిభను చాటుకుంది. కోనసీమ జిల్లా నుంచి నాలుగు విజ్ఞానశాస్త్ర ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని జిల్లా విద్యాశాఖ అధికారి పి. నాగేశ్వరరావు తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన ప్రాజెక్టులు..జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, వన్నె చింతలపూడి, వ్యవసాయ అభివృద్ధి లక్ష్య ప్రాజెక్టు, మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల, పాద ఒత్తిడి ద్వారా విద్యుత్ ఉత్పత్తి, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉబలంక, సౌర విద్యుత్ ఆధారిత శక్తి ఉత్పత్తి, పాఠశాలల సంరక్షణ లాల్ బహదూర్ శాస్త్రి మున్సిపల్ ఉన్నత పాఠశాల, రామచంద్రాపురం, సుస్థిర వ్యవసాయం ఈ విజయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అత్యధిక విజ్ఞానశాస్త్ర ప్రాజెక్టులు జాతీయ స్థాయికి సాధించిన జిల్లాగా కోనసీమ నిలవడమే కాకుండా, వరుసగా రెండోసారి ఈ ఘనతను సాధించి రికార్డు సృష్టించిందని డీఈవో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల ఎంపికలో కీలక పాత్ర పోషించి, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యంను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఈ అపూర్వ విజయానికి గాను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తమ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ విజయాలు విద్యార్థుల సృజనాత్మకతకు, ఉపాధ్యాయుల అంకితభావానికి, జిల్లా విద్యాశాఖ సమిష్టి కృషికి నిదర్శనంగా నిలుస్తున్నాయని అధికారులు తెలిపారు.

# అక్షర స్కూల్లోలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట గొల్లపుంత రోడ్డు అక్షర స్కూల్‌లో బుధవారం క్రిస్మస్ సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. అక్షర స్కూల్లో లో ప్రతి పండుగను ఘనంగా జరుపుతూ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలి యజేస్తామని అక్షర స్కూల్ విద్యాసంస్థల డైరెక్టర్స్ వంక రాంబాబు(విజ్ఞాన్ రాంబాబు), బొప్పన వెంకట్రావులు తెలిపారు. అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతాక్లాజ్ వేషధారణతో టీచర్లు చిన్నారులతో నృత్యాలు చేయించారు, అందరికీ బహుమతులు అందజేశారు. మత సామరస్యానికి ప్రతీకగా అన్ని పండుగల గురించి అవగాహన కల్పించటం తమ స్కూల్ బాధ్యత అని అన్నారు. క్రిస్టమస్ క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన పండగ అని, ప్రపంచ దేశాలలో ఉన్న క్రైస్తవులందరూ డిసెంబర్ 25 నా క్రీస్తు పుట్టినరోజుగా ఆనందోత్సాహాలతో వేడుకగా జరుపుకుంటారని అక్షర స్కూల్ డైరెక్టర్స్ ప్రసంగంలో విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది పాల్గొని క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

### జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన

# సీనియర్ పాత్రికేయులు ముత్యాల బాబ్జికి శుభాకాంక్షలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** "సీనియర్ పాత్రికేయులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సన్నిహితులు అయిన మా గురువులు జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులై నందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు. "ప్రసాద్ నాయుడు బూసి జయలక్ష్మి భాస్కర రావు కొత్తపేట గ్రామ సర్పంచ్ మండల అధ్యక్షులు గనిశెట్టి వీరేశ్,పల్లి యేసు,కార్యదర్శి కదలి భీమ, టౌన్ కార్యదర్శి ఎలిశెట్టి ప్రభాకర్, చిలకమర్తి శ్రీనివాస్, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలియజేశారు.

### నదీ కోతకు గురైన ప్రాంతాన్ని

# పరిశీలించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామంలో నది కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. ప్రభుత్వం ఇక మీదటైనా దీని మీద దృష్టి పెట్టి నష్ట నివారణ చర్యలు ఇంకా పెరగకుండా అరికట్టాలి. అక్కడ ఉన్న విలువైనటువంటి లంక భూములు మరియు పంట పొలాలు విలువైనవి కాబట్టి ఏటిగట్టు కూడా ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉంది. ఇది డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద ప్రభుత్వం వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని చిర్ల జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





జనసేన పార్టీకి

# అన్ని కులాలు మతాలు సమానమే..

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నానాజీ



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** తిమ్మాపురం గ్రామ జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు మాదారపు తాతాజీ హిందూ, క్రిస్టియన్, ముస్లింల క్యాలెండర్‌ను వేయడం ద్వారా పవన్ కళ్యాణ్ ఆలోచనలు సూర్తిగా తీసుకుని వేయడం జరిగిందని ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. కాకినాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాతాజీ నేతృత్వంలో ఎమ్మెల్యే క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామంలో ప్రతి ఇంటిలోనూ క్యాలెండర్ ఉండాలనే ఆలోచనతో 6000 క్యాలెండర్‌లను వేయించిన తాతాజీ స్ఫూర్తి మరువలేనిదని అన్నారు. అలాగే అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు అని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలియజేశారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా సుమారు 70 వేల మందికి చర్చలకు కేకులు పంచడం జరుగుతుందని గతంలో 65, వేలు కేకులను పంచమని ఈ సంవత్సరం మరో 5000 పెరిగాయని గుర్తించిన చర్చలకు జన సైనికులు వచ్చి ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు.

రైతులకు రైతు యూరియా కార్డులు

# అందజేసిన కరెడ్ల గోవిందు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కొవ్వూరు, తూరంగి రైతులకు యూరియా ఎరువులకు సంబంధించి గవర్నమెంట్, వ్యవసాయ శాఖ జారీ చేసిన కార్డుల పంపిణీ కార్యక్రమానికి కొవ్వూరు రైతు సేవా కేంద్రంలో గ్రామ ప్రెసిడెంట్ పిల్లి చక్రారావు అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు కరెడ్ల గోవిందు ఆధ్వర్యంలో తూరంగి 242 కార్డులు, కొవ్వూరు 420, మొత్తం 662 కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్డుల వల్ల రైతులు రైతు భరోసా కేంద్రాలలో, సొసైటీలలో మరియు ఎరువుల షాపుల నందు యూరియా తీసుకొనవచ్చునని తెలియజేశారు. ఈ సందర్భంగా కొవ్వూరు, తూరంగి రైతులు రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నీటి సంఘం అధ్యక్షులు సింగం బాబ్జి, జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు ముమ్మిడి వెంకటరావు, తూరంగి జనసేన మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము, ఏడి. దుర్గా లక్ష్మి, బీసీఎల్. ఏడి ప్రశాంతి, ఏవో సత్యనారాయణ, వి.ఏ.ఏ.వెం కటరమణ, రైతులు మేర్నడి దొరబాబు, ఊబా భద్రం, పిల్లి సూర్యప్రకాష్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు రైతులు పాల్గొన్నారు.

భాష్యం పాఠశాలలో

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి భాష్యం పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని క్రిస్మస్ అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రదర్ రవికుమార్ విచ్చేసి విద్యార్థులకు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. క్రీస్తు జన్మదిన వృత్తాంతం నాటికను విద్యార్థులు ప్రదర్శించారు. ఏసు పుట్టుక గురించిన సాంటా క్లాజ్, మేరీ మాత దేవదూతలు వేషధారణలో సందడి చేస్తూ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. క్రిస్మస్ ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సభికులు, ఆహూతులను అలరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఈగల జయ ధనర్జున మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ యొక్క ప్రాముఖ్యత, ప్రేమ, శాంతి, సేవా భావం వంటి విలువలపై ప్రసంగించారు. పాఠశాల ప్రైమరీ హెచ్ఎం కాత్యాయనీ మాట్లాడుతూ క్రిస్మస్ సందేశం విద్యార్థుల్లో మానవీయ విలువలను పెంపొందిస్తుందని తెలిపారు. చివరగా ప్రిన్సిపాల్ జయ ధనర్జున, కాత్యాయనీ క్రిస్మస్ కేకును కట్ చేసి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, పాఠశాల జోనల్ ఇన్చార్జ్ వి.గోవిందరాజు విద్యార్థులకు, తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# రసాబాసగా మండల బడ్జెట్ సమావేశం..




**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం సమీక్ష బడ్జెట్ సమావేశం రసాబాసగా మారింది. గ్రామాల్లో అభివృద్ధి చెందడం లేదని తగు నిధులు రావటం లేదని సర్పంచ్లు ఆవేదం వ్యక్తం చేశారు. కాకినాడ రూరల్ మండలం మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ అనంతలక్ష్మి త్రిమూర్తులు ఆధ్వర్యంలో ఎంపీడీవో పి.సతీష్ అధ్యక్షతన మండల సమీక్ష బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు బెజవాడ వీర వెంకట సత్యనారాయణ, నేమం చిన్న నువ్వు మాట్లాడుతూ మా గ్రామాల్లో అభివృద్ధి లేదనే ఒక ప్రైవేటు కళాశాల యాజమాన్యం పన్నులు కట్టకుండా పర్మిషన్లు తీసుకోకుండా ఫ్లోర్ మీద ఫ్లోర్ వేయడం జరుగుతుందని పంచాయతీ సిబ్బంది అడిగితే రాజకీయ నాయకులు పలుకుబడితో సమాధానం చెప్పట్లేదని ఎలా అయితే గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేయగలుగుతామని అన్నారు అలాగే రోడ్లపై రోడ్లు వేయడం జరుగుతుందని రోడ్లు లేని చోట్ల రోడ్లు వేయటం లేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా అభివృద్ధికి కేంద్రం 60 శాతం పంచాయతీ 40 శాతం పెట్టుబడి పెట్టుకోవాలని అంటే పంచాయతీలో అంత నిధులు ఎక్కడ ఉంటాయని 40 శాతం పెట్టుబడి ఎలా పెట్టుకుంటామని వారు అధికారులు ప్రశ్నించారు. ఏది ఏమైనా గ్రామాల అభివృద్ధికి అధికారులు ప్రభుత్వం తోడ్పాటు చేయాలని అన్నారు. అనంతరం వచ్చిన కొత్త అధికారులను పరిచయాలు పాత అధికారులు వీడ్కోలతో పాటు ప్రమోషన్ వచ్చిన అధికారులకు సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నురుకుర్తి రామకృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 26న 120 అడుగుల సాయికోటి మహాస్థూపం ఆవిష్కరణ

## జ్యోతుల శ్రీనివాస్‌కు ఆహ్వానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా తుని మండలం మరువాడ ఆశ్రమంలో నూతనంగా నిర్మించిన 60 అడుగుల ఎత్తు సాయి కోటి స్థూపంపై 60 అడుగుల ఎత్తున శ్రీ షిరిడి సాయిబాబా మూడు విగ్రహాలతో కూడిన మొత్తం 120 అడుగుల ఎత్తుగల సాయి కోటి మహా స్థూపాన్ని 26 న ఆవిష్కరించ నున్నారు. ఈ శుభ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడలోని శ్రీ షిరిడి సాయి సేవాశ్రమం నుండి సాయిబాబా, గురుదేవుల ఆశీస్సులు కోరుతూ కొందరు సాయిబాబా భక్తులు మరువాడ ఆశ్రమం వరకు 50 కి.మీ.ల పొడవునా 3 రోజుల శ్రీ షిరిడి సాయి పల్లకీని భుజాన మోస్తూ పాదయాత్రగా బుధవారం ఉదయం 4.30 గంటలకు బయలు దేరారు. మార్గం మధ్యలో కత్తిపూడి, రావికంపాడు, బెండపూడి మీదుగా అన్నవరంనకు చేరుకుని రాత్రికి బస చేస్తారు. గురువారం ఉదయం 4.30గంటలకు అన్నవరం నుంచి బయలుదేరి తేటగుంట, రాజులకొత్తూరు, హంసవరం, వెలమ కొత్తూరు, నర్సీపట్నం, వై.జంక్షన్ మీదుగా పాయకరావుపేటకు చేరుకుని రాత్రికి బస చేస్తారు. శుక్రవారం ఉదయం 4.30 గంటలకు పాయకరావుపేట మండి బయలుదేరి రేఖవానిపాలెం మీదుగా మరు వాడ ఆశ్రమానికి చేరుకుంటారు. ఈ శ్రీ షిరిడి సాయి పాదయాత్ర బుధవారం కత్తిపూడికి చేరుకున్న సందర్భంగా బృందం సభ్యులు స్థానిక సాయి ప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ స్వగృహానికి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిశారు. 120 అడుగుల సాయికోటి మహాస్థూపం ఆవిష్కరణ కార్యక్రమానికి సతీసమేతంగా ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ జ్యోతుల శ్రీనివాస్, సాయిప్రియ సేవా సమితి ఛైర్ పర్సన్ జ్యోతుల గంగాభవాని దంపతులకు ఆహ్వాన పత్రికను అందించారు. ప్రయాణ బడలికతో ఉన్న పాదయాత్ర బృందం సభ్యులు అందరికీ ఈ దంపతులు ఉపహారాన్ని అందించి, వారికి ఉపశమన సేవలను అందించారు.

# తుని జనసేన పార్టీలో భారీగా మహిళల చేరిక

**తుని గడ్డపై ఎగురుతున్న జనసేన జెండా**

**పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై భారీగా వీర మహిళల చేరిక**



**తుని, విశ్వం వాయిస్ న్యూస్ :** తుని నియోజకవర్గంలో జనసేన పార్టీ అత్యంత వేగంగా బలోపేతం అవుతోంది. జనసేనాని పవన్ కళ్యాణ్ నిబద్ధత, ఆయన రాజకీయ ప్రస్థానంలో పాటిస్తున్న విలువలు చూసి క్షేత్ర స్థాయిలో ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలోకి తరలి వస్తు న్నారు. తుని పట్టణ జనసేన పార్టీ కార్యాల యంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సూచనల మేరకు, రాష్ట్ర ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ బుల్లెట్ వాసు ప్రోత్సాహంతో చేరికల ప్రత్యేక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వీర మహిళ కసిరెడ్డి దుర్గా రత్నం ఆధ్వర్యంలో తుని పట్టణానికి చెందిన పలువురు మహిళలు జనసేన పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాద రంగా ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక సరికొత్త ఒరవడిని సృష్టించిన నాయకుడు పవన్ కళ్యాణ్. కేవలం అధికారం కోసం కాకుండా సామాజిక మార్పు కోసం ఆయన చేస్తున్న పోరాటం యువతను, మహిళలను విశేషంగా ఆకట్టు కుంటోంది. "ప్రశ్నించే గొంతుక" నుండి "పరిష్కారం చూపే నాయకుడి" వరకు ఆయన ఎదిగిన తీరు అమోఘం. అందుకే పార్టీలో చేరామని ఈ సందర్భంగా మహిళలు ప్రకటించారు. జనసేన పార్టీలో కాకినాడ ఎంపీ ఉదయ శ్రీని వాస్ మహిళలకు ఇచ్చే ప్రాధాన్యత మరే ఇతర పార్టీలోనూ కనిపించదు. తునిలో వీర మహిళలు స్వచ్ఛందంగా పార్టీలోకి రావడం అనేది రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి బలమైన పునాది. మహిళా సాధికారత కోసం పవన్ కళ్యాణ్ తీసుకుంటున్న నిర్ణయాలు క్షేత్ర స్థాయిలో మహిళల్లో భరోసాని నింపుతున్నాయి. తుని నియోజకవర్గంలో గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసేందుకు నాయకులు సమన్వయంతో పని చేస్తున్నారు. కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ దిశానిర్దేశంలో రాష్ట్ర ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ బుల్లెట్ వాసు తోపాటు నాయకులు ప్రజల సమస్యలపై పోరా డుతూ పార్టీని ప్రతి ఇంటికీ తీసుకెళ్తున్నారు. నేటి చేరికలు కేవలం సంఖ్యకు సంబంధించినవి కాదు. ఇది ఒక రాజకీయ నిశ్శబ్ద విప్లవానికి సంకేతం. తునిలో జరుగుతున్న ఈ చేరికలు పవన్ కళ్యాణ్ పట్ల ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకానికి నిదర్శనమని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు బోనం చినబాబు, దండెం రామకృష్ణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అద్దేపల్లి బాలాజీ, డైరెక్టర్ బొప్పన రాంబాబు, మగసాల శ్రీనివాస్, జి.నాగబాబు, పినపాత్రుని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే సినిమా టికెట్ రేట్లకు

# ఒకే జీవో ఉండేలా నిర్ణయం : మంత్రి కందుల

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో సినిమా టికెట్ ధరల విషయంలో నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ, అన్ని సినిమాలకు వర్తించేలా ఒకే సమగ్ర జీవోను తీసుకురావాలని భావిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. బుధవారం సచివాలయంలో జరిగిన సినిమా టికెట్ ధరల హేతుబద్ధీకరణ కమిటీ సమీక్షా సమావేశం అనంతరం మంత్రి దుర్గేష్ మీడియాతో మాట్లాడారు. ప్రతి సినిమా బడ్జెట్‌ను బట్టి విడివిడిగా జీవోలు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలికి, ఒకే విధానం కింద టికెట్ ధరలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. సినిమా పరిశ్రమ మనుగడ సాగించడంతో పాటు, సామాన్య ప్రేక్షకుడిపై భారం పడకుండా సమతుల్యత పాటిస్తామని, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని సినీ పరిశ్రమకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. పెద్ద బడ్జెట్ సినిమా, ఆర్టిస్టుల రెమ్యూనరేషన్ పై చర్చించి ఒక నిర్ణయానికి వస్తామన్నారు. అన్నింటికీ కేటగిరీ ప్రకారం సమానంగా టికెట్ల ధరలు పెంచే విధానం పరిశీలిస్తున్నామన్నారు. త్వరలోనే డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సినీ పరిశ్రమ సమస్యలు కూడా విని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలుగు సినిమా పాన్ ఇండియా దాటి పాన్ వరల్డ్ అయిందని అన్నారు. పాన్ ఇండియా సినిమా వల్ల నిర్మాతలకు బడ్జెట్ విపరీతంగా పెరుగుతోందన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఏపీలో సినిమా టికెట్ల రేట్ల హేతుబద్ధీకరణపై ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐ అండ్ పీఆర్ డైరెక్టర్, ఏపీ ఎస్ ఎఫ్ టీవీ మరియు టీడీసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, లా డిపార్ట్ మెంట్ సెక్రటరీ, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ సమీక్షా సమావేశం ఇవాళ జరిగిందన్నారు. మల్టీప్లెక్స్ లు, సింగిల్ స్క్రీన్ల టికెట్ ధరల హేతుబద్ధీకరణపై, హై బడ్జెట్ సినిమా టికెట్ల పెంపునకు అనుసరించాల్సిన విధానాలపై కమిటీ చర్చించిందన్నారు. సమగ్రంగా చర్చించిన అనంతరం కమిటీ ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుందని వెల్లడించారు. ఇండియాలో ఏపీని చలచిత్ర నిర్మాణానికి ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. చలనచిత్ర, టెలివిజన్ పరిశ్రమ వృద్ధిని ప్రోత్సహిస్తామని మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. అంతకుముందు కమిటీ సభ్యులు దర్శకులు జాస్తి ధర్మతేజ, డిస్ట్రిబ్యూటర్ నక్కలపూడి సాయిబాబు, ఫిల్మ్ ప్రొడ్యూసర్ కూచిబట్ల వివేక్, ఎగ్జిబిటర్ లు సోంపల్లి శివ ప్రసాద్, అలంకార్ ప్రసాద్ తదితరులు మంత్రి దుర్గేష్ తో పేషీలో భేటీ అయి తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం మంత్రి దుర్గేష్ ను సత్కరించారు.

# జ్యోతుల నవీన్‌కు శుభాకాంక్షల వెల్లువ

## మర్యాదపూర్వకంగా కలిసిన నులుకుర్తి

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా వరుసగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన జ్యోతుల నవీన్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీపై ఆయనకున్న పట్టు, కార్యకర్తలను సమన్వయం చేయడంలో ఆయన చూపుతున్న చొరవను గుర్తించి అధిష్టానం మరోసారి నవీన్‌పై నమ్మకం ఉంచడంతో నియోజకవర్గాల్లోని కీలక నేతలు ఆయనను కలిసి అభినందనలు తెలుపుతున్నారు. బుధవారం కాకినాడలోని శశికాంత్ నగర్ నివాసంలో జ్యోతుల నవీన్‌ను కాకినాడ రూరల్ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన శుభసందరరేగా ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో జ్యోతుల కుటుంబానికి ఉన్న ప్రాముఖ్యతను, పార్టీ అభివృద్ధికి నవీన్ చేస్తున్న కృషిని నులుకుర్తి కొనియాడారు. నవీన్ నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఈ సందర్భంగా నులుకుర్తి ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో నవీన్ దిశానిర్దేశం కార్యకర్తలకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని వారు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో నులుకుర్తితో పాటు మేకా లక్ష్మణరావు, బూరిగ ఆశీర్వాదం, రాందేవ్ సీతయ్య దొర, కొండా వినాయక్, దమ్ము నూకరాజు తదితర నేతలు పాల్గొని నవీన్‌కు తమ మద్దతును, అభినందనలను తెలియజేశారు.

ఆదర్శ పాఠశాలను

# సందర్శించిన అధికారి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం శంఖవరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను అకడమిక్ మోనిటరింగ్ అధికారి కె.ధర్మకుమార్ బుధవారం సందర్శించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల అర్థ సంవత్సరం, ప్రీ ఫైనల్ పరీక్షల మార్కులు రోజువారి స్టడీ అవర్స్, పబ్లిక్ పరీక్షల సంసిద్ధత గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని సంబంధించిన రికార్డులు పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, రోజువారి పరీక్షల గురించి సి, డి గ్రేడ్ విద్యార్థుల గురించి, ఉపాధ్యాయులు అమలు చేస్తున్న కార్యక్రమాలను గురించి తెలుసుకున్నారు. 6,7,8,9 తరగతుల విద్యాశక్తి అమలు చేసే విధానాన్ని, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఎంత వరకు మెరుగ య్యారు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు అందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వీరరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాపుల ఐక్యతకు

# శక్తివంచన లేకుండా పనిచేస్తా : ఆళ్ల



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలోని రాజానగరం నియోజకవర్గంలో కాపుల ఐక్యతకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని కాపుకుటుంబాల్లో అలుముకుంటున్న సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తున్నట్లు రాజానగరం నియోజకవర్గ కాపు జేఏసీ కన్వీనర్ యాళ్ళ మాసరయ్య తెలిపారు. బుధవారం ఆయన తన బృందంతో నియోజక వర్గంలోని రాజానగరం, కోరుకొండ, సీతానగరం, మండ లాల్లో సుడిగాలి పర్యటన చేసారు. సీతానగరం మండలం కూనవరం, రఘుదేవపురం, చక్ర ద్వారబంధం తదితర గ్రామాలలో పర్యటించి, స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ,రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కాపుల ఐక్యత వర్థిల్లాలి, జై భీమ్ అంటూ నినాదాలుచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపుల ఐక్యతకు శక్తివంచన లేకుండాపని చేస్తానని, నియోజకవర్గంలోని కాపులు అందర్నీ సమన్వయం చేసి వారిలో ఉన్న లోటుపాట్లను సరిదిద్దుకుంటూ కాపుల కుటుంబాలకు విద్యార్థులకు కాపు జేఏసీ తరఫున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నియోజకవర్గం కాపు జేఏసి కన్వీనర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు తనను నియమించారని, అందుకువారికి కాపు సంఘాల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయిల శేషగిరి,రంగా శ్రీను, లక్కిశెట్టి శివ నాగరాజు, గరగా శ్రీధర్ బాబు, గుగ్గిలం రామదుర్గం, జాజుల కుమార్, బొరుసు వెంకటేష్, నాగవరపు నాగేశ్వరరావు, దూడల రాము, సంగీత కృష్ణ, ఆళ్ళ పాటిగోవింద్, కాపు యువత పెద్దలు పాల్గొన్నారు.

### బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలతో

# ఎంపీ పురంధేశ్వరి ముఖాముఖి

## బీజేపీని బలోపేతానికి కృషి చేయాలి



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కరించడం ద్వారా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర పూర్వ అధ్యక్షురాలు,ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు నిచ్చారు. రాజమహేంద్ర వరం రూరల్ 3వ మండల నాయకులు, కార్యకర్తలు బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలతో ధవళేశ్వరం కాటన్ మ్యూజియంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా డెల్టా రూపశిల్పి సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి ఎంపీ పురందేశ్వరి పూలమాలవేసి భక్త్యంజలి ఘటించారు. నాయకులు, కార్యక ర్తలతో కల్సి అల్పాహారం స్వీకరించారు. అందరి తో కల్సి నేలపైనే కూర్చుని, పేరుపేరునా అందరి వివరాలు, సాధక బాధకాలు అడిగి తెలుసుకు న్నారు. పలు విషయాలు చర్చించారు. పంచా యితీ స్థాయిలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ పురందేశ్వరి సూచిం చారు. ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, మండల అధ్యక్షుడు షేక్ సాజిద్, మండల ప్రధాన కార్యదర్శి కుబేర రావు, అసెంబ్లీ నాయకులు యానాపు ఏసు, ఆకుల శ్రీధర్, సీనియర్ నాయకులు ఒంటెద్దు స్వామి, పన్నాల వెంకట సంతోషి, తనుబుద్ధి సూర్యభాస్కర్, గుర్రాల వెంకట్రావు, కొండలరావు, యువమోర్చ నాయకుడు ధనుంజయ్, ఓబిసి నాయకులు జి.సూరిబాబు, నాగేశ్వరరావు, రామలక్ష్మి, జగన్నాథం, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు తగరం సురేష్, రాజు, పొరోజు ఏసు, షేక్ సత్తార్, ఆనంద సాగర్, శ్రీనివాసు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత సమాజ స్థాపనకు కృషి చేద్దాం..

## జగతికి శాంతి సందేశమిచ్చిన మహానుభావుడు ఏసు ప్రభువు
## క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి / నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రైస్తవ సోదరులకు మంత్రి కందుల దుర్గేష్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, కరుణకు ప్రతీకగా నిలిచిన ఏసు ప్రభువు ఆశించిన శాంతియుత సమాజ స్థాపనకు కృషి చేద్దామని మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రపంచమానవాళికి శాంతియుత మైన, ప్రేమపూర్వకమైన జీవనమార్గాన్ని ఉపదేశించి సమాజాన్ని సంస్కరించిన యుగకర్త ఏసు ప్రభువు అన్నారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ అనే పదాలను ఉదహరిస్తూ దుష్టులను శిక్షించాలని, శిష్టులను రక్షించాలని అంటారు కానీ తనను హింసించి శిలువ వేసిన దుష్టులను సైతం కాపాడమని చెప్పిన మహానుభావుడు ఏసుప్రభువు అని మంత్రి దుర్గేష్ అన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడితేనే సమసమాజ స్థాపన సాధ్యమవు తుందన్నారు. కూటమి ప్రభుత్వం మైనార్టీలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# రాజానగరం నియోజక వర్గానికి పూర్వవైభం : బొడ్డు

## బొడ్డుకు నిమ్మల చిరు సత్కారం



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ పూర్వవైభవానికి అందరం కలిసి పని చేద్దామని రాజమహేంద్రవరం రుడా చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. బుధవారం రాష్ట్ర జలవనరులశాఖ మాత్యులు నిమ్మల రామానాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాజానగరం నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలు ముఖ్యంగా పురుషోత్తంపట్నం రైతుల సమస్యలు, జల వనరులు, సాగునీటి సదుపాయాలు, డ్రైనేజ్ వ్యవస్థ, వరద నివారణ చర్యలు తదితర అంశాలపై నిమ్మలతో సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి భవిష్యత్తులో అమలు చేయాల్సిన అభివృద్ధి ప్రణాళికలను నిమ్మలకు వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చినట్లు బొడ్డు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా బొడ్డు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మలకు కృతజ్ఞతలు తెలియ జేస్తూ పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవి ధంగా రామనాయుడు, బొడ్డుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనం గా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శులు కంటే నాగ కేశవరావు, గంగిశెట్టి చంటి బాబు, తనకాల నాగేశ్వరరావు, కందుల బాబు రాయుడు, చిట్టిప్రోలు పద్దరాజు, పలువురు తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎఫ్రాత ప్రార్థనా మందిరంలో

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## క్రీస్తు చూపిన మార్గంలో పయనిస్తూ తోటి వారిపై ప్రేమతో మెలగాలి





**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం మండలం కానవరం గ్రామంలో ఉన్న ఎఫ్రాత ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి అంగ రంగ వైభవంగా జరిగాయి. గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని సందేశాన్ని ఆలకించి విందు స్వీకరించారు. ఎఫ్రాత ప్రార్థనా మందిరాన్ని విద్యుత్ దీపాలతో కాంతులీనేలా అందంగా అలం కరించారు. పాస్టర్ జి.శ్యామ్ బాబు ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఫైర్ గాస్పెల్ మినిస్ట్రీస్ నుంచి రాజా నీ సన్నిధి పాట రచయిత జె.జాన్ ప్రసంగీకులుగా విచ్చేసారు. ఆయన క్రిస్మస్ ప్రాముఖ్యతను, క్రీస్తు సందేశాన్ని అందించారు. క్రీస్తు చూపిన మార్గంలో అందరూ పయనిస్తూ తోటి వారి పట్ల ప్రేమతో మెలగాలని సూచించారు. పాస్టర్ శ్యామ్ బాబు మాట్లాడతూ ప్రతీ ఏటా ఎఫ్రాత మందిరంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరపడం ఆనవాయితీగా వస్తోందన్నారు. క్రిస్మస్ సందేశం అనంతరం శ్యామ్ బాబును కార్యక్రమాన్ని విచ్చేసిన రాజకీయ పార్టీల నాయకుల చేతులమీదుగా ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో జాన్ మోజెస్, డానియేల్, ప్రభుదాసు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తు పుస్తకంతోనే..

**- డా.హిప్నోపద్మా కమలాకర్**
**- ఎన్టీఆర్ స్టేడియంలో 38వ హైదరాబాద్ బుక్ ఫెస్టివల్**
**- "పిల్లలు-పుస్తకం-సెల్ ఫోన్" అనే అంశంపై అవగాహన సదస్సు**



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** పిల్లల భవిష్యత్తు పుస్త కంతోనే బలపడుతుందని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా. హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. 38వ హైదరా బాద్ బుక్ ఫెస్టివల్ సందర్భంగా యన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో "పిల్లలు- పుస్తకం- సెల్ ఫోన్" అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సు విజయవంతంగా జరిగింది. ఈ సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో పిల్లల జీవితంలో సెల్ ఫోన్ వినియోగం పెరగిపోయిందన్నారు. దాని వల్ల వారి దృష్టి సామర్థ్యం, భావోద్వేగ వికాసం, ఓర్పు తగ్గిపోతున్నాయని తెలిపారు. చిన్న వయసులోనే పుస్తక పఠన అలవాటు పెంపొందిస్తే పిల్లల్లో ఊహాశక్తి, లోతైన ఆలోచన, మానసిక స్థైర్యం బలపడతాయని ఆమె వివరించారు. సెల్ ఫోన్ పిల్లలకు తక్షణ ఆనందం ఇస్తే, పుస్తకాలు దీర్ఘకాలిక ఆనందంతో పాటు జీవితం ఎదుర్కొనే శక్తిని అందిస్తాయని డా. హిప్నో పద్మా కమలాకర్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల చేతిలో సెల్ ఫోన్ పెట్టే ముందు, రోజుకు కనీసం కొంత సమయం పుస్తకాలతో గడిపేలా ప్రోత్సహించాలని ఆమె సూచించారు.అలాగే, పిల్లలు మాటలను కాకుండా తల్లిదండ్రుల ప్రవర్తనను అనుకరిస్తారని పేర్కొన్నారు.ఇంట్లో పుస్తక పఠనం ఒక అలవాటుగా మారితే పిల్లల్లో సహజంగానే చదవాలనే ఆసక్తి పెరుగుతుందని అన్నారు. పడుకునే ముందు కథలు చెప్పడం, పిల్లలతో కలిసి చదవడం వంటి చిన్న చర్యలు వారి మానసిక ఆరోగ్యంపై దీర్ఘకాల ప్రభావం చూపుతాయని ఆమె తెలిపారు.ఈ సదస్సు అనిశెట్టి రజిత వేదికపై జరిగింది. హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు యాకుబ్, తెలంగాణ బాలోత్సవం సుజాత, సోమయ్య, మమత, లయన్స్ క్లబ్ లియో చైర్ పర్సన్ జి.కృష్ణవేణీ, కోశాధికారి జయశ్రీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలంగాణ బాలోత్సవం నిర్వాహకులు తెలిపారు.

# పి.సి.సర్కార్ జూనియర్‌చే స్టిక్ మనోహర్ పుస్తకావిష్కరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ మెజీషియన్ డాక్టర్ ఎస్. మనోహరరావు (స్టిక్ మనోహర్) ఇంగ్లీష్‌లో రచించిన "ప్రోబ్లమ్స్ ఆఫ్ మెజీషియన్స్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ : ఎ సోషియలాజికల్ స్టడీ" అనే పుస్తకాన్ని పి.సి. సర్కార్ జూనియర్ (డాక్టర్ ప్రదీప్ చంద్ర సర్కార్) కలకత్తాలో మంగళవారం తన నివాసంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్కార్ జూనియర్ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో మెజీషియన్ల జీవితాలను సంపూర్ణంగా అధ్యయనం చేయడంతో పాటు వారి సమస్యలపై పరిశోధన చేయడం అభినందనీయమన్నారు. మేజిక్ రంగంలో ఉన్నత స్థానాన్ని సాధించడమే కాకుండా సహచర మెజీషియన్ల అభివృద్ధి, అభ్యున్నతికి మనోహర్ చేస్తున్న కృషి ఆదర్శప్రాయ మన్నారు. ఈ పరిశోధన కోసం మెజీషియన్లను స్వయంగా కలిసి వారి స్థితిగతులు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆ సమస్యలకు పరిష్కార మార్గాలను సూచిస్తూ విశ్లేషణాత్మక పుస్తకాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం విశేషమన్నారు. డాక్టర్ ఎస్ మనోహరరావు ( స్టిక్ మనోహర్ ) మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతుల్ని చేస్తున్న మెజీషియన్ల స్థితిగతులను గురించి సమాజానికి తెలిసేవిధంగా పరిశోధన చేశానని, దీనిపై తీసుకువచ్చిన పుస్తకాన్ని పి. సి.సర్కార్ జూనియర్ చేతుల మీదుగా ఆవిష్కరింప చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మెజీషియన్లకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ పుస్తకాన్ని తన తల్లి కీర్తిశేషురాలు ఎస్. చంద్రావతి, భార్య కె.సిహెచ్. సోమేశ్వరి దేవి, కుమార్తె పుష్యమి మనోహర్, మరదలు వి.హేమగిరీశ్వరిలకు అంకితం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం కు చెందిన మెజీషియన్లు కె.విజయ్ కుమార్, జి.అనురాగ్, కాకినాడకు చెందిన మెజీషియన్లు ఎస్. కె.సతీష్, ఇ.ఉదయ్ పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ భరత్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

## వైసిపి మహిళా మణుల్లారా అత్యాచారాలు, హత్య కాండలు గుర్తుకు రాలేదా..
## - మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాళ్ళ ధ్వజం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, మీ పార్టీ అధినేత జగన్ మెప్పుకోసం తెలుగు దేశం పార్టీ నాయకులపై, ప్రజా ప్రతినిధులపై అవాకులు, చవాకులు మాట్లాడితే సహించేది లేదని తెలుగుదేశం పార్టీ నగర మహిళా నాయకురాళ్ళు భరత్ వ్యవహార శైలి పై ధ్వజమెత్తారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో బుధవారం తెలుగుదేశం పార్టీ రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, మాట్లాడుతూ ఆదిరెడ్డి వాసు కుటుంబానికి రాజకీయ వారసత్వ చరిత్ర ఉందని, నిత్యం ఆ కుటుంబం ప్రజా జీవితంలో మమేకమై ఉంటుందన్నారు. ఆ కుటుంభాన్ని, ఆదిరెడ్డి వాసు ను విమర్శించెంత స్థాయి, రాజకీయ చరిత్ర భరత్ కు అన్నారు. భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వేల మంది పేద ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు చేయూత అందిస్తున్న ఆ కుటుంబాన్ని రోడ్డున పడేసి బురద జల్లడం హాస్యాస్పదమన్నారు. గత ఐదేళ్ల ఎంపీగా అధికారంలో ఉన్నప్పుడు నగరంలో ఒక్క అభివృద్ధి పనైనా చేసిన దాఖలాలు లేవని, చేసిన పనులు కూడా నాణ్యత లేకుండా కమిషన్ కోసం కక్కుర్తి పడి చేసినవే నన్నారు. 18 నెలల్లోనే ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నగరంలో ఎన్నో అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. ఎంపీ హయాంలో రెచ్చిపోయిన బ్లేడ్ బ్యాచ్లు ,రౌడీయిజం ,గంజాయి బ్యాచిలు ఈ 18 నెలల కాలంలో గణనీయంగా తగ్గిపోయారని, ఎక్కడ కనిపించడం లేని వారిపై కేసులు, పిడి చట్టం ప్రయోగించడం చేస్తున్నామన్నారు. మహిళల రక్షణ కోసం మీ భద్రత మా బాధ్యత అనే కార్యక్రమం చేపట్టమని ప్రజలను, పోలీసులను భాగస్వామ్యం చేస్తూ నేరాలను తగ్గించామని తెలుసుకోవాలన్నారు. జగన్ ప్రభుత్వంలో జరిగని విధంగా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే వాసు అన్ని దేవాలయ కమిటీలను నియమించారన్నారు. వైసిపి మహిళా మణుల్లారా జగన్ ప్రభుత్వంలో మహిళలపై, బాలికలపై జరిగిన అత్యాచారాలు, హాత్యాకాండలు గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. ఇటీవల నగరంలో బాలిక అత్యాచారంలో పందితులకు వైసిపి మహిళలు కొమ్ము కాసిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ మాట్లాడుతూ నగరంలో మంత్రి లోకేష్ పర్యటనలో ఆదిరెడ్డికి కుటుంబానికి ప్రజలు, మహిళల ఆదరణ చూసి ఓర్వ లేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మంత్రి లోకేష్ స్వయంగా ఆదిరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తామని స్పష్టం చేయడంతో వచ్చే ఎన్నికల్లో కూడా తనకు అవకాశం లభించదనే ఆందోళనను భరత్ చెందుతు న్నాడని ఎద్దేవా చేశారు. లోకేష్ నగర పర్యటన విజయవంతం కావడం కావడం బట్టి మాజీ ఎంపీ భరత్ కు కనువిప్పు కలగాలన్నారు. మంత్రిగా, పార్టీ నాయకునిగా నిత్యం బిజీ బిజీగా ఉండే లోకేష్ నగర పర్యటన వాయిదా పడడం వెనుక ఆదిరెడ్డి తో చెడిందని అభూత కల్పనలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. రాజకీయాలంటే తెలియని విద్యార్థుల హృదయాల్లో, మైండ్లలో కుల,మత, విష సంస్కృతులను, నేర ప్రవృత్తి రాజకీయాలను ప్రోత్సహిస్తున్న ఆ పార్టీ అదినేత జగన్ ను చూసి స్థానిక నాయకులు రెచ్చిపోవడం, చేస్తే సహించేది లేదన్నారు. ప్రజలేమి అమాయకులు కాదని అన్ని గమనిస్తున్నారని తెలుసుకోవాలని ఇకనైనా మాజీ ఎంపీ భరత్ ఆత్మకైనా లేదంటే చరిత్ర హీనుడు అవుతావని చండీ ప్రియ అన్నారు. తురకాల నిర్మల మాట్లాడుతూ, రాజకీయాల్లో ఉన్న భరత్ రాజకీయాలు హుందాగా చేయాలని, వ్యక్తిగత విషయాలకు వెళితే తాము కూడా వ్యక్తిగత విషయాలు మాట్లాడాల్సి వస్తుందని హెచ్చరించారు. మీడియా సమావేశంలో ద్వారా పార్వతి సుందరి, సయ్యద్ అప్సరి, తురకల నిర్మల, బోనుఈశ్వరి, గొర్రెల రమణి, కప్పల వెలుగు కుమారి,మీసాల నాగమణి, లీలావతి, దొంగ నాగమణి, బూరా కల్పన తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో చేనేత పరిశ్రమకు తక్షణం సహాయం చెయ్యాలి

## - చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** చేనేత పరిశ్రమ నేడు సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆంధ్రప్రదేశ్ చేనేత కులాల సమైక్య కన్వీనర్ పంపన రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక రాజమండ్రి ప్రెస్ క్లబ్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంపన రామకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయం తరువాత అత్యంత ప్రాముఖ్యత కలిగి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ మందికి ఉపాధి కల్పించే చేనేత పరిశ్రమ నేడు సంక్షోభాన్నీ ఎదుర్కొంటుంది,చేనేత పరిశ్రమకు ప్రధానమైనది ప్రాథమిక చేనేత సహకార సంఘాలు. ఆ సంఘాలు ప్రస్తుతం సభ్యులకు ఉపాధి కల్పించలేని స్థితికి చేరుకుని నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. రాష్ట్ర చేనేత సహకార సంఘాలకు 13 సం?లుగా ఎన్నికలు లేని కారణంగా సహకార సంఘాల పరిస్థితి అస్తవ్యవస్థంగా ఉంది. వెంటనే ఎన్నికలు జరిపించి తద్వారా పాలక మండలిని నియమించి సొసైటీల అభివృద్ధికి సహకరించాలని కోరుచున్నాము. చేనేత సహకార సంఘాల ద్వారా తయారైన బట్టలకు 30 శాతం రిబేటు సంవత్సరం పొడవునా వర్తింపచేయాలి. ప్రస్తుతం ప్రభుత్వం నుండి చేనేత సహకార సంఘాలకు ఆప్కో మరియు ఇతర పథకాల ద్వారా రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేసి తద్వారా చేనేత కార్మికులను (కళాకారులు) ఆదుకోవాలి. చేనేత సహకార సంఘాలను పావలా వడ్డీ (25 పైసలు) అమలు చేయాలి. చేనేతకు జీఎస్టి మినహాయింపు ఇచ్చి, చేనేతను ఆదుకోవాలి, ఇది ప్రభుత్వాలు కనీస బాధ్యతగా గుర్తించాలి. ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఇచ్చే రూ. 25,000/-లు ప్రోత్సాహాన్ని వెంటనే అమలుపరచాలి. చేనేత కార్మికులకు ప్రతి మగ్గానికి 200 యూనిట్లు కరెంటు ఫ్రీ అన్నారు, వెంటనే అమలుపరచాలి. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత స్కూల్ యూనిఫామ్ చేనేత సహకార సంఘాల ద్వారా కొని, స్కూళ్లకు సరఫరా చేస్తే ఇటు చేనేత కార్మికులకు, పేద దర్జీలకు చేతినిండా పని ఉండి, ఈ రంగంలో పని చేసే వారికి వృత్తి భద్రత కలిగి ఆత్మహత్యలు లేకుండా ఉంటాయి. చేనేత పని వారికి ప్రధాన ముడి సరుకు అయిన చిలప నూలుపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 15% సబ్సిడీ మొత్తాన్ని నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రతి అర్హత గల చేనేత కార్మికుడికి అందే ఏర్పాటుతో పాటు దళారీలను అరికట్టే చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వాన్ని కోరుట గురించి. 100 భారతీయ సంస్కృతిలో భాగమైన చేనేతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం 5 వేల కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించాలి. ప్రభుత్వం జనతా వస్త్ర పథకం ప్రవేశపెట్టి చేనేతకు పూర్వ వైభవం తీసుకువచ్చి తద్వారా ప్రభుత్వం అమ్మకాలను ప్రోత్సహించాలి అని అన్నారు. ఈ సమావేశంలో చేనేత సహకార సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సినీ వాయిస్ CINEMA

# బాబోయ్.. రష్మిక ఏందమ్మా ఈ రక్తపాతం..

## అంచనాలు పెంచేసిన మైసా ఫస్ట్ గ్లింప్స్..




హీరోయిన్లు ఇప్పుడు ట్రెండ్ సెట్ చేస్తున్నారు. కేవలం గ్లామర్ పాత్రలు కాదు.. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతోపాటు.. ఛాలెంజింగ్ రూల్స్ చేసేందుకు సై అంటున్నారు. యాక్షన్ పాత్రలతో అదరగొట్టేస్తున్నారు. ఇప్పటికే వరుస హిట్లతో జోష్ మీదున్న రష్మిక.. ఇప్పుడు మరో పవర్ ఫుల్ పాత్రతో అడియన్స్ ముందుకు రాబోతుంది.నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ఇప్పుడు మస్త్ జోరు మీదున్న సంగతి తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ముద్దుగుమ్మ నటించిన ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధిస్తుంది. తెలుగు, హిందీ భాషలలో అటు హిట్స్.. ఇటు ఆఫర్లతో ఫుల్ బిజీగా ఉంటుంది ఈ అమ్మడు. ఇటీవలే ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతో మంచి విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు మైసా సినిమాతో మరోసారి అడియన్స్ ముందుకు రాబోతుంది. ప్రస్తుతం రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటేస్ట్ మూవీ మైసా. డైరెక్టర్ రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్న ఈ మాస్ యాక్షన్ చిత్రంపై మంచి క్యూరియాసిటీ నెలకొంది. ఈ సినిమాతోనే రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. తాజాగా ఈ మూవీ ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. తాజాగా విడుదలైన మైసా ఫస్ట్ గ్లింప్స్ అంచనాలను పెంచేసింది. బ్యాక్ గ్రౌండ్ లో డైలాగ్స్ తోపాటు.. రష్మిక పాత్రను పరిచయం చేశాడు డైరెక్టర్. "నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది.. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింది" అంటూ వచ్చే డైలాగ్స్ మరింత ఆసక్తిని కలిగిస్తున్నాయి. ప్రతీకారం తీర్చుకునే మైసా పాత్రలో రష్మిక నటిస్తున్నట్లు గ్లింప్స్ చూస్తే తెలుస్తోంది. ఇందులో రష్మిక రక్తంతో తడిసిన గన్ పట్టుకుని తనపైకి వచ్చేవాళ్లను చంపుతున్నట్లు చూపించారు. ఇందులో రష్మిక పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాను అన్ ఫార్ములా ఫిల్మ్ బ్యానర్ పై అత్యధిక భారీ బడ్జెట్ తో అజయ్, అనిల్ సయ్యపురెడ్డిలు నిర్మిస్తున్నారు. ఈసినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. త్వరలోనే ఇందులో నటించే నటీనటుల వివరాలను ప్రకటించనున్నారు.

# స్టైల్‌తో కట్టిపడేస్తున్న బ్యూటీ.. ఆషికా అందానికి ఫిదా అవ్వాల్సిందే..!

అందాల ముద్దుగుమ్మ ఆషికా రంగనాథ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు ఈ మధ్య వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తుంది. ఇక ఏ కాస్త సమయం దొరికినా సరే ఈ బ్యూటీ తన బ్యూటిఫుల్ ఫొటోస్ షేర్ చేస్తూ సోషల్ మీడియాలో నానా హంగామా చేస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లూ కలర్ లెహెంగా ధరించి, తన క్యూట్‌నెస్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టిట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి. కన్నడ బ్యూటీ ఆషికా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ చిన్నది 2016లో క్రేజీ బాయ్ అనే కన్నడ మూవీతో ఇడస్ట్రీకి పరిచయం అయయింది.మొదటి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ చిన్నది తర్వాత రాంబో2, మధగజ , రేమ్మో వంటి సినిమాల్లో నటించి మెప్పించింది. అక్కడ వరస ఆఫర్స్ అందుకుంటూ క్రేజీ హీరోయిన్‌గా మంచి గుర్తింపు సంపాదించుకుంది. తర్వాత కళ్యాణ్ రామ్ సరసన అమిగోస్ చిత్రంలో నటించి, ఈ మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చి, టాలీవుడ్ అభిమానుల మనసు దోచుకుంది. ఈ మూవీ తర్వాత నాగార్జున సరసన నా సామి రంగ మూవీలో నటించి తన నటన, అందంతో ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. దీంతో ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. నా సామిరంగ తర్వాత మిస్ యూ మూవీలో కూడా నటించి మెప్పించింది. దీని తర్వాత ఈ చిన్నది ఏకంగా టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి సరసనే ఛాన్స్ కొట్టేసింది. విశ్వంభర మూవీతో ఈముద్దుగుమ్మ నటిస్తుంది. వరసగా అవకాశాలు అందుకుంటూ టాలీవుడ్‌లో ఈ బ్యూటీ తన సత్తాచాటుతుందనే చెప్పాలి. ఇక ఈ చిన్నది ప్రస్తుతం రవితేజ సరసన భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో నటించింది, ఈ మూవీ తర్వలో విడుదల కానుంది. దీంతో మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటూ ఈ అమ్మడు తన అందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఆషికా బ్లూకలర్ లెహెంగాలో ఉన్న ఫొటోస్ తన ఇన్ స్టాలో షేర్ చేసింది. ఇందులో ఈ అమ్మడు చాలా సింపుల్‌గా కనిపిస్తూ, అందం చందాలతో కట్టిపడేసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి



# భర్తలను చంపేందుకు భార్యల డీల్స్..



**ట్విస్టులతో సాగే రివేంజ్ క్రైమ్ థ్రిల్లర్.. ఓటీటీలో ట్రెండింగ్..**

ఒకరి భర్తను మరొకరు చంపాలని ఇద్దరు భార్యలు డీల్ చేసుకుంటారు. ఆ తర్వాత ఏం జరిగింది.. ? ఇద్దరి జీవితాల్లో ఎలాంటి పరిస్థితులు చోటు చేసుకున్నాయి? అనేది ఈ సిరీస్ కాన్సెప్ట్. ప్రస్తుతం ఈ సిరీస్ ఓటీటీలో దూసుకుపోతుంది. అదిరిపోయే ట్విస్టులు, ఊహించని మలుపులతో సాగే ఈ సిరీస్ ఇప్పుడు ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇంతకీ ఆ సిరీస్ పేరెంటో తెలుసుకుందామా. సాధారణంగా ఓటీటీలో విభిన్న కాన్సెప్ట్ చిత్రాలు స్ట్రీమింగ్ అవుతుంటాయి. డిఫరెంట్ కంటెంట్ సినిమాలు, వెబ్ సిరీస్ లను అడియన్స్ ముందుకు తీసుకువస్తుంటారు మేకర్స్. హారర్, సస్పెన్స్, మిస్టరీ సినిమాలకు డిజిటల్ ప్లాట్ ఫామ్ లో మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఓ క్రైమ్ థ్రిల్లర్ డ్రామా ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతుంది. ఒకరి భర్తను మరొకరు చంపేలా ఇద్దరు భార్యలు డీల్ ఫిక్స్ చేసుకుంటారు. కానీ ఆ తర్వాత వచ్చే ట్విస్టులు అదిరిపోతాయి. ఇద్దరి జీవితాల్లో ఊహించని సంఘటనలు చోటు చేసుకుంటాయి. ఆద్యంతం మలుపులతో థ్రిల్లింగ్ గా సాగుతుంది. ఈ సిరీస్. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఆ సిరీస్ పేరు కర్మా కోర్మా. ఇందులో రివేంజ్ తోపాటు వంటలు, స్నేహం, రొమాన్స్ అంశాలు కూడా ఉంటాయి. ఇది బెంగాలీ వెబ్ సిరీస్. ఊహించని హత్యలు, భర్తల మర్డర్ ప్లాన్ చేసే భార్యల ప్లానింగ్ తో ఈ సిరీస్ సాగుతుంది. ఇందులో బెంగాలీ నటీనటులు రితాభరి చక్రవర్తి, సోహిణి సర్కార్ ప్రధాన పాత్రలు పోషించారు. మన జీవితంలో కర్మ మనం చేసిన పనుల ఫలితం అయితే.. కోర్మా రుచికరమైన భోజనం. ఈ రెండింటినీ కలిపి పదునైన క్రైమ్ త్రిల్లర్ గా మలిచారు డైరెక్టర్ ప్రతీమ్ డి. గుప్తా. వంటల ద్వారా ఇద్దరు మహిళల మధ్య ఏర్పడిన పరిచయం మరింత బలంగా మారుతుంది. ఆ తర్వాత ఆ స్నేహం పగ, ప్రతికారం, హత్యలకు దారి తీస్తాయి. అప్పటికే భర్తలతో విసిగిపోయిన ఈ ఇద్దరు వారిని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలనుకుంటారు. అందుకు ఒకరి భర్తను మరొకరు చంపాలని డీల్ కుదుర్చుకుంటారు. అందుకు వంటతోనే చంపాలని ప్లాన్ చేసుకుంటారు. ఆ తర్వాతే అసలు ట్విస్టులు మొదలవుతాయి.. చివరకు ఇద్దరు జీవితాల్లో ఏం జరిగిందనేది సినిమా. ప్రస్తుతం ఈ సిరీస్ ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. ప్రస్తుతం బెంగాలీ భాషలో మాత్రమే అందుబాటులో ఉంది.

# 2025లో భారత క్రికెట్‌కు వీడ్కోలు పలికిన 10 మంది తోపు ప్లేయర్లు వీళ్లే..

క్రీడా వాయిస్

## కన్నీటి పర్యంతమైన అభిమానులు

2025లో భారత క్రికెట్ గడ్డపై ఒక గొప్ప శకం ముగిసింది. దశాబ్ద కాలం పాటు మనల్ని ఉర్రూతలూగించిన స్టార్ ఆటగాళ్లు ఒక్కొక్కరుగా పక్కకు తప్పుకోవడంతో మైదానాలు మూగబోయాయి. అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆ 10 మంది దిగ్గజాల రిటైర్మెంట్ ప్రయాణంపై ఓ లుక్కేద్దాం. 2025లో భారత క్రికెట్ గడ్డపై ఒక గొప్ప శకం ముగిసింది. దశాబ్ద కాలం పాటు మనల్ని ఉర్రూతలూగించిన స్టార్ ఆటగాళ్లు ఒక్కొక్కరుగా పక్కకు తప్పుకోవడంతో మైదానాలు మూగబోయాయి. అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆ 10 మంది దిగ్గజాల రిటైర్మెంట్ ప్రయాణంపై ఓ లుక్కేద్దాం.



1. విరాట్ కోహ్లీ: క్రికెట్ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన ఆటగాళ్లలో ఒకరైన విరాట్ కోహ్లీ, మే 12, 2025న టెస్ట్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పి అందరినీ షాక్‌కు గురిచేశారు. మోడ్రన్ క్రికెట్‌లో టెస్ట్ ఫార్మాట్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచిన విరాట్, ఫిట్‌నెస్ పరంగా ఇప్పటికీ కుర్రాళ్లకు పోటీ ఇచ్చేలా ఉన్నా.. యువతకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో వైట్ జెర్సీని పక్కన పెట్టారు. ఇకపై ఆయన కేవలం వన్డేల్లో మాత్రమే పరుగుల వేట కొనసాగించనున్నారు.

2. రోహిత్ శర్మ: భారత కెప్టెన్ రోహిత్ శర్మ మే 7, 2025న టెస్ట్ క్రికెట్ నుంచి నిష్క్రమించారు. ఓపెనర్‌గా టెస్టుల్లో కొత్త శకాన్ని సృష్టించిన రోహిత్, కెప్టెన్‌గా భారత్‌ను టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. తన దూకుడుతో టెస్టుల్లోనూ సిక్సర్ల వర్షం కురిపించిన రోహిత్, ఇప్పుడు తన దృష్టంతా 2027 వన్డే వరల్డ్ కప్ పైనే ఉంచారు.

3. చతేశ్వర్ పుజారా: టీమిండియా నమ్మదగ్గ బ్యాటర్, రెండో రాహుల్ ద్రవిడ్‌గా పేరు తెచ్చుకున్న చతేశ్వర్ పుజారా ఆగస్టు 24న అన్ని ఫార్మాట్ల నుంచి తప్పుకున్నారు. ఆస్ట్రేలియా గడ్డపై శరీరాన్ని తూటాల్లాంటి బంతులకు ఎదురొడ్డి భారత్‌కు చారిత్రాత్మక విజయాలు అందించిన ఘనత పుజారాది. ఓపికకు నిలువుటద్దంలా నిలిచిన ఈ నయా వాల్ రిటైర్మెంట్ టెస్ట్ క్రికెట్ ప్రేమికులను బాగా కలిచివేసింది.

4. అమిత్ మిశ్రా: ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్‌లో తన గూగ్లీలతో మేటి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టిన అమిత్ మిశ్రా సెప్టెంబర్ 4న ఆటకు స్వస్తి పలికారు. 25 ఏళ్ల పాటు సుదీర్ఘంగా కొనసాగిన ఆయన క్రికెట్ కెరీర్ స్ఫూర్తిదాయకం. ప్రస్తుతం ఆయన కామెంటేటర్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించి అభిమానులకు చేరువగా ఉంటున్నారు.

5. వృద్ధిమాన్ సాహా: భారత్ అత్యుత్తమ వికెట్ కీపర్లలో ఒకరైన వృద్ధిమాన్ సాహా ఫిబ్రవరి 1న రిటైర్మెంట్ ప్రకటించారు. వికెట్ల వెనుక మెరుపు వేగంతో కదిలే సాహా, స్టంపింగ్స్ చేయడంలో దిట్ట. టెస్టుల్లో ధోనీ తర్వాత ఆ లోటును భర్తీ చేసిన సాహా, తన చివరి రంజీ మ్యాచ్ ఆడి భావోద్వేగంతో మైదానాన్ని వీడారు.

6. పీయూష్ చావ్లా: 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ గెలిచిన జట్లలో సభ్యుడైన పీయూష్ చావ్లా జూన్ నెలలో రిటైర్ అయ్యారు. చాలా చిన్న వయసులోనే జట్టులోకి వచ్చిన చావ్లా, తన లెగ్ స్పిన్‌తో టీమిండియాకు, ఐపీఎల్‌లో కోల్‌కతా, ముంబై జట్లకు ఎన్నో విజయాలు అందించారు.

7. ఇషాంత్ శర్మ: 300 పైగా టెస్ట్ వికెట్లు తీసిన టీమిండియా పొడగరి పేసర్ ఇషాంత్ శర్మ, డిసెంబర్ నెలలో టీ20 ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పారు. 2008లో ఆస్ట్రేలియా పర్యటనలో రికీ పాంటింగ్‌ను బెంబేలెత్తించిన ఇషాంత్ ప్రదర్శన ఇప్పటికీ క్రికెట్ ఫ్యాన్స్ కళ్లముందే ఉంది. టెస్టుల్లో భారత్ పేస్ దళానికి ఆయన చాలా కాలం నాయకత్వం వహించారు.

8. మోహిత్ శర్మ: 2015 ప్రపంచకప్‌లో భారత్ తరపున మెరిసిన మోహిత్ శర్మ డిసెంబర్ 3న అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చారు. స్లోయర్ బంతులతో బ్యాటర్లను బోల్తా కొట్టించడంలో మోహిత్ దిట్ట. ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ తరపున అద్భుతమైన సెకండ్ ఇన్నింగ్స్ చూసిన తర్వాత ఆయన రిటైర్మెంట్ ప్రకటించడం గమనార్హం.

9. వరుణ్ ఆరోన్: భారత గడ్డపై నుంచి 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయగలనని నిరూపించిన వరుణ్ ఆరోన్ జనవరిలో అన్ని ఫార్మాట్ల నుంచి తప్పుకున్నారు. గాయాల కారణంగా ఆయన కెరీర్ ఆశించిన స్థాయిలో సాగకపోయినా, భారత్ నుంచి వచ్చిన అత్యంత వేగవంతమైన బౌలర్లలో ఒకరిగా గుర్తింపు పొందారు.

10. రిషి ధావన్: దేశవాళీ క్రికెట్‌లో రారాజుగా వెలిగిన హిమాచల్ ప్రదేశ్ ఆల్ రౌండర్ రిషి ధావన్ జనవరి 5న ఆటకు స్వస్తి పలికారు. అటు బంతితోనూ, ఇటు బ్యాట్‌తోనూ రాణించిన రిషి, టీమిండియా తరపున పరిమిత అవకాశాలే పొందినప్పటికీ దేశవాళీ క్రికెట్‌లో మాత్రం లెజెండ్‌గా నిలిచిపోయారు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...



## 36 బంతుల్లో సెంచరీ.. 54 బంతుల్లో 150.. ఏబీ డివిలియర్స్‌కు రిటైర్మెంట్ గిఫ్ట్ ఇచ్చిన వైభవ్

బీహార్ సంచలనం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్‌లో మరోసారి చరిత్ర సృష్టించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డును కేవలం 10 బంతుల తేడాతో బద్దలు కొట్టాడు. బీహార్ సంచలనం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్‌లో మరోసారి చరిత్ర సృష్టించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డును కేవలం 10 బంతుల తేడాతో బద్దలు కొట్టాడు. రాంచీలోని జేఎస్‌సీఏ ఓవల్ మైదానంలో అరుణాచల్ ప్రదేశ్‌పై వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. కేవలం 84 బంతుల్లో 190 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, 15 భారీ సిక్సర్లు ఉన్నాయి. 226 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్, కేవలం 36 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేశాడు. ఇది విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీగా రికార్డులకు ఎక్కింది. కొద్దిలో డబుల్ సెంచరీ మిస్ అయినప్పటికీ, అతను సృష్టించిన ప్రభంజనం మాత్రం మామూలుగా లేదు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అతివేగంగా 150 పరుగుల మార్కును అందుకున్న ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు చరిత్ర సృష్టించాడు. గతంలో ఈ రికార్డు ఏబీ డివిలియర్స్ పేరిట ఉండేది. డివిలియర్స్ 2015 ప్రపంచకప్‌లో వెస్టిండీస్‌పై 64 బంతుల్లో 150 పరుగులు పూర్తి చేశాడు. అయితే, వైభవ్ కేవలం 54 బంతుల్లోనే 150 పరుగుల మైలురాయిని చేరుకుని, డివిలియర్స్ కంటే 10 బంతులు తక్కువ ఆడి ఈ వరల్డ్ రికార్డును తన సొంతం చేసుకున్నాడు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com